ఎడిటర్ : డా.దామా విజయ్‌కుమార్

మా కలం - సామాన్యుడి బలం

CELL : 9440352036

# స్వర్ణసాగరం

WWW.SWARNASAGARAM.COM

PRGI : APTEL/26/A1104

జాతీయ తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

9440352036

ఆంధ్రప్రదేశ్ తెలంగాణ

సంపుటి : 1, సంచిక : 168

పేజీలు : 8

బుధవారం 2 సెప్టెంబర్ 2026

వెల : 2-00



## సంక్షేమాభివృద్ధితో

# సుపరిపాలన



- పేదల ఆర్థిక సాధికారతే లక్ష్యం
- నదుల అనుసంధానంతో నీటి సమస్యకు పరిష్కారం
- గత పాలకులు బటన్ నొక్కారు.. రోడ్లకు గుంతలు పెట్టారు
- ఓటమి భయంతోనే గొడ్డలి పార్టీ ఏకగ్రీవాలు వద్దంటోంది
- పేదల సేవలో ప్రజా వేదిక సభలో ముఖ్యమంత్రి చంద్రబాబు

**స్వర్ణసాగరం, నర్సాపురం**

పేదల ఆర్థిక సాధికారతే లక్ష్యంగా సంక్షేమం, అభివృద్ధి, సుపరిపాలనకు సమ ప్రాధాన్యం ఇస్తూ కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతోందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తెలిపారు. మొగల్తూరులో మంగళవారం నిర్వహించిన పేదల సేవలో ప్రజా వేదిక, ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని ఆయన ప్రసంగించారు. 31 ఏళ్ల క్రితం సెప్టెంబరు 1న ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా తొలిసారి ప్రమాణ స్వీకారం చేశానని చంద్రబాబు గుర్తుచేశారు. అప్పటి నుంచి ఇప్పటివరకు అనేక సంస్కరణలకు శ్రీకారం - మిగతా 3లో



## ఓటర్ల జాబితా సవరణ షెడ్యూల్

# పొడిగింపు

- అక్టోబరు 9న తుది ఓటర్ల జాబితా ప్రచురణ
- క్లెయిమ్స్, అభ్యంతరాల స్వీకరణకు ఈ నెల 10 వరకు అవకాశం

**స్వర్ణసాగరం, విజయవాడ**

ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియకు సంబంధించి రాజకీయ పక్షాల అభ్యర్థన మేరకు భారత ఎన్నికల సంఘం (ఈసీఐ) సవరించిన షెడ్యూల్‌ను విడుదల చేసింది. ఈ మేరకు గతంలో ప్రకటించిన క్లెయిమ్స్, అభ్యంతరాల స్వీకరణ గడువును ఈ నెల 10వ తేదీ వరకు పొడిగించారు. క్లెయిమ్స్, అభ్యంతరాల పరిష్కారం, నోటీసుల ప్రక్రియకు గతంలో నిర్ణయించిన తుది గడువు సెప్టెంబరు 28 కాగా, సవరించిన షెడ్యూల్ ప్రకారం అక్టోబరు 5వ తేదీ వరకు పొడిగించినట్లు అధికారులు తెలిపారు. అలాగే గతంలో అక్టోబరు 3న తుది ఓటర్ల జాబితాను ప్రచురించాల్సి ఉండగా, సవరించిన షెడ్యూల్ మేరకు అక్టోబరు 9న తుది జాబితా ప్రచురించనున్నట్లు పేర్కొన్నారు. - మిగతా 3లో

## స్థానిక ఎన్నికలకు

# కసరత్తు




- రాష్ట్రంలో పంచాయతీ ఎన్నికలకు 1,36,326 పోలింగ్ స్టేషన్లు
- రాష్ట్రంలో మొత్తం 13,278 గ్రామపంచాయతీలన్న ఎస్ఈసీ అనిల్‌చంద్ర పునేఠా
- పోలింగ్ స్టేషన్ల అంశంలో అభ్యంతరాలు, క్లెయిమ్‌లు తీసుకున్నామని వ్యాఖ్య

**అమరావతి, మహానగర్**

రాష్ట్రంలో స్థానిక సంస్థలకు ఎన్నికలు నిర్వహించేందుకు అవసరమైన ఏర్పాట్లలో అధికార యంత్రాంగం కసరత్తు చేస్తున్నారు. మరోవైపు సమగ్ర ఓటర్ల నమోదు ప్రత్యేక జాబితా (సర్) ప్రక్రియ చురుగ్గా సాగుతోంది. ప్రతి పంచాయతీలో ఇంటింటా సర్వే పూర్తి చేసి ఎస్సీ, ఎస్టీ, బీసీ ఓటర్ల గుర్తింపు, పోలింగ్ కేంద్రాల జాబితా తయారీ ప్రక్రియ చేపట్టారు. ఇందులో భాగంగా కీలక పోలింగ్ కేంద్రాల - మిగతా 3లో

## ఉత్తరాంధ్ర చరిత్రలో

# అపురూప ఘట్టం

- పోలవరం ఎడమ కాలువ ద్వారా అనకాపల్లి జిల్లాకు గోదావరి జలాలు
- నేడు పాయకరావుపేటలో జలాలకు హారతి ఇచ్చి విడుదల చేయనున్న సీఎం చంద్రబాబు
- 2.87 లక్షల ఎకరాలకు సాగునీరు, 5.23 లక్షల మందికి తాగునీరు అందించే లక్ష్యం
- నాలుగు నదులు, తూర్పు కనుమలు దాటుతూ సాగిన కాలువ నిర్మాణం
- భవిష్యత్తులో ఉత్తరాంధ్ర సుజల స్రవంతికి అనుసంధానం చేసి 8 లక్షల ఎకరాలకు నీరు



**స్వర్ణసాగరం, అమరావతి**

ఉత్తరాంధ్ర ప్రజల దశాబ్దాల సాగునీటి కలను సాకారం చేస్తూ గోదారమ్మ ఆ ప్రాంతంలోకి అడుగుపెడుతోంది. పోలవరం ప్రాజెక్టు ఎడమ ప్రధాన కాలువ ద్వారా గోదావరి జలాలు అనకాపల్లి జిల్లా వరకు పరుగులు పెడుతున్నాయి. నాలుగు నదులను, తూర్పు కనుమల కొండలను దాటుకుని వస్తున్న ఈ జలధార, ఉత్తరాంధ్ర బీడు భూములను సస్యశ్యామలం చేసేందుకు సిద్ధమైంది. ఈ చారిత్రక ఘట్టానికి గుర్తుగా, ముఖ్యమంత్రి చంద్రబాబు రేపు (సెప్టెంబరు 2) అనకాపల్లి జిల్లా పాయకరావుపేటలో గోదావరి జలాలకు 'జల హారతి' ఇచ్చి లాంఛనంగా విడుదల చేయనున్నారు. ఇచ్చిన మాట ప్రకారం ఈ ఏడాదిలోనే అనకాపల్లికి నీళ్లు అందించి, కూటమి ప్రభుత్వం తన సంకల్పాన్ని నిలబెట్టుకుంది. మంగళవారం మధ్యాహ్నం 2:20 గంటలకు పాయకరావుపేటకు చేరుకోనున్న ముఖ్యమంత్రి చంద్రబాబు, - మిగతా 3లో

## అక్షర ఆంధ్రకు

# అద్భుత ఫలితాలు



3

- వచ్చే సెప్టెంబరుకు 100 శాతం అక్షరాస్యత: మంత్రి నారా లోకేశ్
- పాఠశాల విద్య, ఇంటర్మీడియట్ విద్య శాఖలపై మంత్రి నారా లోకేశ్ సమీక్ష
- వచ్చే ఏడాది సెప్టెంబర్ నాటికి సంపూర్ణ అక్షరాస్యత సాధనకు పక్కా ప్రణాళికలు
- అక్షర ఆంధ్ర కార్యక్రమంతో ఏడాదిలో 25 లక్షల మందికి అక్షరజ్ఞానం
- బడిబయట ఉన్న 1.64 లక్షల మంది పిల్లలను పాఠశాలల్లో చేర్పించాలని ఆదేశం
- మధ్యాహ్న భోజనంపై ఫీడ్‌బ్యాక్ ఇవ్వాలని తల్లిదండ్రులకు, టీచర్లకు సూచన
- ఇంటర్ విద్యార్థులకు 'తల్లికి వందనం' కింద రూ.1051 కోట్ల ఆర్థిక సాయం

## ఇళ్ల నిర్మాణానికి

# ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్



3

# సుప్రీంకోర్టు కీలక నిర్ణయం

- నీట్ పేపర్ లీకేజీ ఆందోళనకారులపై ఎఫ్ఐఆర్‌లు ఎత్తివేత..
- ఢిల్లీతోపాటు దేశవ్యాప్తంగా జరిగిన ఆందోళనలో పాల్గొన్నవారిపై నమోదైన ఎఫ్ఐఆర్‌లు రద్దు
- రాజ్యాంగంలోని ఆర్టికల్ 142ను ఉపయోగించి కోర్టు ఈ నిర్ణయం
- ఆందోళనల్లో పాల్గొన్న యువత, విద్యార్థులకు భారీ ఊరట
- సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ ఆధ్వర్యంలోని బెంచ్ ఈ తీర్పు వెల్లడి

2



# భారత జీడీపీ వృద్ధిపై ప్రధాని మోదీ హర్షం

ఏప్రిల్–జూన్ త్రైమాసికంలో భారత జీడీపీ అంచనాలకు మించి 7.8శాతం వృద్ధి నమోదు చేయడం పట్ల ప్రధానమంత్రి నరేంద్ర మోదీ హర్షం వ్యక్తం చేశారు. దేశ ప్రజల సంకల్ప బలం, సమష్టి కృషితోనే ఇది సాధ్యమైందంటూ ఆయన ఇన్‌స్టాగ్రామ్‌లో ఓ వీడియోను పంచుకున్నారు. ఒకవైపు ఇరాన్ యుద్ధంతో ప్రపంచమంతా సంక్షోభంలో కూరుకుపోయి, సరఫరా గొలుసు దెబ్బతిన్నప్పటికీ భారత్ మాత్రం వేగంగా అభివృద్ధి చెందుతోందని ప్రధాని ఆ సందేశంలో వివరించారు. మరోవైపు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ చేపట్టిన 'ఛాత్రోం కీ గూంజ్' క్యాంపెయిన్‌పై ఆయన పరోక్షంగా విమర్శలు గుప్పించారు. కొందరి ఝూట్ కీ గూంజ్‌ను ప్రచారాన్ని ఛేదించుకుని దేశ ఆర్థిక వ్యవస్థ పరుగులు పెడుతోందని వివరించారు. వోకల్ ఫర్ లోకల్, వెడ్ ఇన్ ఇండియా మంత్రాన్ని పఠించాలని యువతకు ప్రధాని పిలుపునిచ్చారు.

"భారతదేశంలో నిరాశలో కూరుకుపోయిన కొందరు వ్యక్తులు అబద్ధాలను ప్రచారం చేస్తూ, నలువైపులా నిరాశను వ్యాప్తి చేసే పనిలో పడ్డారు. వీటన్నింటినీ అధిగమించి, ఆ మాటలన్నింటినీ పటాపంచలు చేస్తూ మన దేశం 7.8% వృద్ధిని సాధించింది. మనం ఈ వృద్ధి వేగాన్ని ఇలాగే కొనసాగించాలి. మనం ఇంకా ముందుకు సాగాలి, ఇందుకోసం ఆత్మనిర్భర్ భారత్‌గా మారడం చాలా అవసరం. స్వదేశీ మంత్రమైన 'వోకల్ ఫర్ లోకల్'ను పాటించాలి. విహారయాత్రల కోసం విదేశాలకు వెళ్లడం మానుకోవాలి. పెళ్లిళ్లు విదేశాల్లో చేసుకోకూడదు. 'వెడ్ ఇన్ ఇండియా' అనే మంత్రాన్ని ఆచరించాలి. అలాగే, అవసరం లేకపోతే బంగారం కూడా కొనుగోలు చేయకూడదు. మనం స్వదేశీ విధానాలపై ఎంతగా పట్టుబడితే, స్వయం సమృద్ధిపై ఎంతగా దృష్టి పెడితే మనకు స్వాతంత్ర్యం వచ్చి 100 ఏళ్లు పూర్తయ్యే



నాటికి మన యువతకు 'వికసిత్ భారత్'ను అందిస్తామన్న పూర్తి నమ్మకం నాకుంది."

**'ముందు చూపు నిర్ణయాల వల్లే ఇది సాధ్యమైంది'**

మోదీ ప్రభుత్వం ముందు చూపుతో తీసుకున్న నిర్ణయాలే వల్లే 7.8 శాతం జీడీపీ వృద్ధి సాధ్యమైందని కేంద్ర మంత్రి గజేంద్ర సింగ్? షెకావత్ పేర్కొన్నారు.? "ప్రధాని మోదీ నాయకత్వంలో తీసుకున్న కీలకమైన నిర్ణయాలు వల్లే ఇది సాధ్యమైందని స్పష్టం చేశారు. భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ప్రధాని తీసుకున్న నిర్ణయాలు ఆర్థిక వ్యవస్థను మార్చేశాయన్నారు. అలాగే, దేశాన్ని తయారీ రంగానికి కేంద్రంగా మార్చే లక్ష్యంతో చేపట్టిన విధానపరమైన సంస్కరణలు, వ్యాపార నిర్వహణను సులభతరం చేసేలా కల్పించిన అనుకూల వాతావరణం, ఇవన్నీ భారత్ పెట్టుబడులకు ప్రధాన ఆకర్షణ కేంద్రంగా మార్చాయన్నారు. ప్రపంచ ఆర్థిక వ్యవస్థలు ఒత్తిడిలో ఉన్నప్పుడు, భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు ఆందోళన కలిగిస్తున్న తరుణంలో భారత్ కూడా ఒత్తిడికి లోనవుతుందని చాలామంది భావించారు. కానీ వాటన్నింటి మధ్య ప్రధాని మోదీ వ్యవహరించిన తీరు కీలకమన్నారు.

**భారతీయుల కృషి, ఆకాంక్షలకు ప్రతిరూపం**

2026–27 ఆర్థిక సంవత్సరం మొదటి త్రైమాసికంలోనే భారత్ సాధించిన జీడీపీ వృద్ధిని కేంద్ర మంత్రి జితేంద్ర సింగ్ మంగళవారం ప్రశంసించారు. ఈ గణాంకాలు ఆర్థిక వ్యవస్థ బలాన్ని, స్థితిస్థాపకతను ప్రతిబింబిస్తున్నాయని పేర్కొన్నారు. ఈ మేరకు ఆయన ఎక్స్?లో పోస్టు పెట్టారు.? "2026–27 ఆర్థిక సంవత్సరం మొదటి త్రైమాసికంలో భారతదేశం సాధించిన 7.8శాతం వాస్తవ జీడీపీ వృద్ధి, 10.3శాతం నామమాత్ర జీడీపీ వృద్ధి, 8.2శాతం వాస్తవ జీవీఏ వృద్ధి మన ఆర్థిక వ్యవస్థ బలాన్ని, స్థితిస్థాపకతను ప్రతిబింబిస్తున్నాయి. ఈ గణాంకాలు 140 కోట్ల మంది భారతీయుల కృషి, ఆకాంక్షలు, ఆత్మవిశ్వాసానికి ప్రతిరూపం. వివేకవంతమైన పాలన, నిర్ణయాత్మక విధాన రూపకల్పనల మద్దతుతో భారత్? సాధిస్తున్న సంస్కరణలు నరేంద్ర మోదీజీ దార్శనిక నాయకత్వాన్ని స్పష్టంగా కనిపిస్తుంది. మరింత బలమైన, పటిష్ఠమైన భారత్? 'వికసిత్ భారత్' దిశగా స్థిరంగా పురోగమిస్తోంది" అని రాసుకొచ్చారు.

**ఎన్‌డీఏ కూటమి పనితీరుకు నిదర్శనం**

మరోవైపు, భారత జీడీపీ వృద్ధిపై శివసేన నాయకురాలు షైనా ఎన్?సి మాట్లాడారు. జీడీపీ వృద్ధి అనేది నరేంద్ర మోదీజీ నేతృత్వంలోని ఎన్?డీఏ కూటమి పనితీరుకు నిదర్శనమన్నారు. ఓ వైపు ప్రపంచవ్యాప్తంగా పెద్ద యుద్ధాలు జరుగుతున్నా, సరఫరా గొలుసులకు అంతరాయం కలుగుతున్నా, భారత్? అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రధాన ఆర్థిక వ్యవస్థగా నిలిచిందని తెలిపారు. ఇది ఒక అసాధ్యమైన కార్యమని, 140 కోట్ల మంది భారతీయులు మన సమష్టి బలాన్ని ప్రశంసించారని చెప్పారు.

# విద్యార్థులపై ఎఫ్ఐఆర్‌లు ఉపసంహరణ

విద్యార్థుల నిరసనలకు సంబంధించి నమోదైన కేసుల విషయంలో కేంద్ర ప్రభుత్వం కీలక ప్రకటన చేసింది. ఇటీవల దిల్లీలో కాక్రోజ్ జనతా పార్టీ (సీజేపీ) ఆధ్వర్యంలో జరిగిన నిరసనల్లో పాల్గొన్న వారిపై నమోదైన అన్ని ఎఫ్?ఐఆర్?లను ఉపసంహరించుకుంటామని కేంద్ర ఆరోగ్యశాఖ మంత్రి జేపీ నడ్డా తెలిపారు. ఆందోళనల్లో పాల్గొన్న విద్యార్థులపై ఎలాంటి కఠిన చర్యలు తీసుకోబోమని స్పష్టం చేశారు. సుప్రీంకోర్టు విద్యార్థి నిరసనలకు సంబంధించిన ఎఫ్ఐఆర్‌లపై కీలక నిర్ణయం తీసుకున్న కొద్దిసేపటికే నడ్డా ఈ ప్రకటన చేశారు.

సీజేపీ సెప్టెంబర్ 5న తలపెట్టిన నిరసనను విరమించుకోవడాన్ని కేంద్ర మంత్రి నడ్డా స్వాగతించారు. ఈ నేపథ్యంలో బీజేపీ పాలిత రాష్ట్ర ప్రభుత్వాలతో కేంద్రం సంప్రదింపులు జరిపిందని నడ్డా వెల్లడించారు. ఆయా రాష్ట్రాల పరిధిలో సీజేపీ నిరసనల్లో పాల్గొన్న వారిపై నమోదైన ఎఫ్ఐఆర్‌లను ఉపసంహరించుకుంటామని రాష్ట్రాలు హామీ ఇచ్చినట్లు తెలిపారు. ప్రభుత్వం యువత సంక్షేమం, అభివృద్ధికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు.

ఈ ఏడాది నీట్ పరీక్షలో అవకతవకలు, పేపర్ లీకేజీకి వ్యతిరేకంగా, జూన్ 20న జంతర్ మంతర్ వద్ద సీజేపీ ఆందోళన చేపట్టింది. అప్పటి విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలనే డిమాండ్‌తో ఈ ఉద్యమం పలు నగరాలకు విస్తరించింది. జులై 20న సీజేపీ చేపట్టిన చలో పార్లమెంటు ఆందోళనలో నిరసనకారులు, భద్రతా బలగాలకు మధ్య ఘర్షణలు జరిగాయి. చివరకు ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయడం, ఇతర డిమాండ్లకు ప్రభుత్వం అంగీకరించడంతో జులై 25న సీజేపీ ఈ ఆందోళనను విరమించింది. అయితే ఆ హామీలను కేంద్రం అమలు




చేయడం లేదంటూ సెప్టెంబర్ 5న మరోసారి మార్చ్‌కు సీజేపీ పిలుపునిచ్చింది.

ఎఫ్ఐఆర్‌లు కొట్టివేసిన సుప్రీంకోర్టు

కాగా, ఆందోళనల్లో పాల్గొన్న వారిపై పలు కేసులు నమోదయ్యాయి. ఈ కేసులపై సుప్రీంకోర్టులో విచారణ జరగగా, విద్యార్థుల నిరసనలకు సంబంధించిన ఎఫ్ఐఆర్‌లన్నింటినీ కొట్టివేస్తూ మంగళవారం ధర్మాసనం కీలక నిర్ణయం తీసుకుంది. అనంతరం కేంద్రం కూడా కేసుల ఉపసంహరణకు హామీ ఇచ్చింది. కేంద్రం తరఫున సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా, విద్యార్థుల ఆందోళనల అనంతరం సీజేపీ నాయకత్వానికి ఇచ్చిన మూడు హామీలను ప్రభుత్వం నెరవేర్చేందుకు కట్టుబడి ఉందని సుప్రీంకోర్టుకు తెలిపారు. ఆందోళనల్లో పాల్గొన్న విద్యార్థులపై జులై 20 నుంచి 25 వరకూ దేశవ్యాప్తంగా నమోదైన కేసులను కొట్టివేసేందుకు సుప్రీంకోర్టు తన అధికారాలను ఉపయోగించాలని కోరారు. ఈ వాదనలను పరిగణనలోకి ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ నేతృత్వంలోని త్రిసభ్య ధర్మాసనం ఈ కేసులో కీలక ఆదేశాలు జారీ చేసింది. నీట్ పేపర్ లీకేజీ వ్యవహారంతో మనస్తాపం చెంది ఆత్మహత్య చేసుకున్న విద్యార్థుల కుటుంబాలకు మూడు నెలల్లోగా పరిహారం చెల్లించాలని కేంద్రాన్ని ఆదేశించింది. ఇందుకు సంబంధించి దేశవ్యాప్తంగా ఒక విధానాన్ని రూపొందించాలని స్పష్టం చేసింది. యువ నిరసనకారుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని వారికి పూర్తి న్యాయం చేయడానికి రాజ్యాంగంలోని ఆర్టికల్ 142 కింద ఉన్న అసాధారణ అధికారాల్ని వినియోగిస్తున్నట్లు ధర్మాసనం పేర్కొంది. అయితే కేంద్రం అభ్యర్థన మేరకు జంతర్ మంతర్ వద్ద జరిగిన నిరసనల్లో పాల్గొన్న తీవ్రమైన నేరచరిత్ర కలిగిన 2,873 మందిపై మాత్రం ఎఫ్?ఐఆర్?లు నమోదు చేసేందుకు దిల్లీ పోలీసులకు సుప్రీంకోర్టు అనుమతి ఇచ్చింది. ప్రాణనష్టం లేదా ఆస్తి విధ్వంసంలో వారి పాత్రపై దర్యాప్తు చేయాలని సూచించింది.

సుప్రీంకోర్టు కీలక ఆదేశాలు, కేంద్ర ప్రభుత్వ హామీల నేపథ్యంలో సెప్టెంబర్ 5న తలపెట్టిన నిరసన మార్చ్‌ను ఉపసంహరించుకుంటున్నట్లు సీజేపీ కో–కన్వీనర్ సౌరవ్ దాస్? సుప్రీంకోర్టు ధర్మాసనానికి తెలిపారు. సెప్టెంబర్ 5న దిల్లీలోని ఇండియా గేట్ నుంచి దిల్లీ పోలీస్ ప్రధాన కార్యాలయం వరకు శాంతియుత మార్చ్ నిర్వహించాలని గతంలో పార్టీ ప్రకటించింది. అయితే కేంద్రం ఇచ్చిన హామీ, ఎఫ్ఐఆర్‌ల ఉపసంహరణకు సంబంధించిన చర్యల నేపథ్యంలో ఆ మార్చ్‌ను రద్దు చేస్తున్నట్లు సీజేపీ నాయకుడు సౌరవ్ దాస్ ప్రకటించారు. విద్యార్థులపై నమోదైన కేసుల విషయంలో సీజేపీ మొదటి నుంచీ వారి తరఫున నిలిచిందని ఆయన తెలిపారు. దిల్లీ పోలీసులు ఇప్పటికే ఎఫ్ఐఆర్‌లను కొనసాగించేందుకు ఆసక్తి చూపడం లేదని సుప్రీంకోర్టులో దరఖాస్తు చేసినట్లు వెల్లడించారు.

# 22 మంది ప్రాణాల్ని కాపాడిన టీ బ్రేక్
## నేపాల్ వరదల్లో కొట్టుకుపోకుండా ఆపింది ఆ 10 నిమిషాలే!

ఒక కప్పు టీ కోసం తీసుకున్న 10 నిమిషాల విరామం– 22 మంది ప్రాణాల్ని కాపాడింది. కైలాస– మానస సరోవర్ యాత్ర కోసం నేపాల్ మీదుగా టిబెట్‌కు వెళ్తున్న బెంగాల్‌లోని బర్ధమాన్‌కు చెందిన యాత్రికులు నేపాల్‌లో సంభవించిన భారీ ఫ్లాష్ ఫ్లడ్ నుంచి త్రుటిలో బయటపడ్డారు. తాము టీ కోసం ఆగకపోయి ఉంటే పరిస్థితి ఎలా ఉండేదో ఊహించుకోవడానికి భయంగా ఉందని వారు చెబుతున్నారు. బర్ధమాన్‌కు చెందిన రిటైర్డ్ హెడ్‌మాస్టర్ కళ్యాణ్ తా, వ్యాపారి బిప్లవ్ హజ్రా సహా 22 మంది బృందంగా కైలాస– మానస సరోవర్ యాత్రకు బయలుదేరారు. ఆగస్ట్ 22న వారు కాఠ్‌మాండూకు చేరుకున్నారు. చైనా వీసాల కోసం ఎదురుచూస్తూ 2 రోజులు గడిచాయి. చివరికి ఆగస్ట్ 25 రాత్రి సుమారు 8.30 గంటలకు వీసాలు వచ్చాయి. వీసాలు వచ్చిన వెంటనే బయలుదేరాలని సూచించడంతో ఆగస్ట్ 26న ఉదయం 6.30 గంటలకు కాఠ్‌మాండూ నుంచి చైనా సరిహద్దు దిశగా ప్రయాణం ప్రారంభించారు.

జస్ట్ 10 నిమిషాల టీ బ్రేక్– అంతలోనే దూసుకొచ్చిన వరద సుమారు రెండున్నర గంటలు ప్రయాణించిన తర్వాత వాహనం ఒక ప్రాంతంలో ఆగింది. అందరూ కాసేపు విశ్రాంతి తీసుకొని టీ తాగారు. ఈ చిన్న విరామమే వారి జీవితాల్ని మార్చింది. టీ తాగిన తర్వాత తిరిగి వాహనంలోకి ఎక్కేందుకు సిద్ధమవుతున్న సమయంలోనే స్థానిక పోలీసులు వారిని అక్కడి నుంచి త్వరగా వెళ్లిపోవాలని హెచ్చరించారు. అప్పటికి యాత్రికులకు వరద పరిస్థితి తీవ్రత గురించి తెలియదు. అంతలోనే కొండల వైపు నుంచి భయంకరమైన శబ్దం వినిపించింది. పైకి చూసిన వారికి తెల్లటి మేఘంలా ఏదో కొండ దిగువకు వేగంగా దూసుకొస్తున్నట్లు కనిపించింది. అయితే అది మేఘం కాదు. నీరు, మట్టి, ఇసుక, భారీ బండరాళ్లతో కూడిన ఫ్లాష్ ఫ్లడ్.

**పోలీసుల హెచ్చరికలతో పరుగులు!**



కళ్యాణ్ తా చెప్పిన వివరాల ప్రకారం– పోలీసులు చేతుల్లో కర్రలతో పరిగెత్తుతూ– 'పరిగెత్తండి.. ఇక్కడి నుంచి వెళ్లిపోండి.' అంటూ వారిని హెచ్చరించారు. ఆ ప్రాంతం గురించి పెద్దగా అవగాహన లేకపోయినా 22 మంది బెంగాలీ యాత్రికులు స్థానికులతో కలిసి ఎత్తైన ప్రాంతం వైపు పరుగులు తీశారు. దాదాపు 200 మీటర్ల ఎత్తుతో ఉన్న ఒక కొండ ప్రాంతంపైకి భయంభయంగానే చేరుకున్నారు. తమకు స్థానికులతో పోలిస్తే అంతగా శారీరక సామర్థ్యాలు లేకపోయినా, ఆ సమయంలో ప్రాణాలు కాపాడుకోవాలనే భయమే తమను పరిగెత్తించిందని చెప్పారు. ఎత్తయిన ప్రాంతానికి చేరుకున్న తర్వాత కూడా వారి భయం తగ్గలేదు. తమ కళ్లముందే వాహనాలు, చెట్లు, ఇళ్లు, పశువులు, మనుషులు వరద ప్రవాహంలో కొట్టుకుపోతున్న దృశ్యాల్ని చూశారు. కళ్యాణ్ ఆ అనుభవాన్ని గుర్తుచేసుకుంటూ తాము నిజంగానే బతికే ఉన్నామా అనే నమ్మకం కూడా కొంత సేపటి వరకు కలగలేదని చెప్పారు. మరణాన్ని అంత దగ్గరగా ఎప్పుడూ చూడలేదని, సమయంలో మనిషి ప్రాణం కోసం చేసే పోరాటాన్ని ప్రత్యక్షంగా చూసినట్లు తెలిపారు. ఒక తల్లి తన బిడ్డ కోసం ఆందోళనగా వెతుకుతున్న దృశ్యం, ఒకరినొకరు పట్టుకొని ప్రాణాలు కాపాడుకునేందుకు స్థానికులు ప్రయత్నించడం వంటి ఘటనల్ని చూసినట్లు వెల్లడించారు.

ఇక ఈ ఘటన తర్వాత బిప్లవ్ హజ్రా కూడా పదేపదే ఆ పది నిమిషాల టీ బ్రేక్ గురించే ఆలోచిస్తున్నారు. వాహనంలో కూర్చున్న సమయంలో తను టాయిలెట్‌కు వెళ్లాల్సి ఉందని చెప్పానని, అప్పుడు కళ్యాణ్ దా అందరం టీ తాగుదామని సూచించారని బిప్లవ్ తెలిపారు. దీంతో సుమారు 10 నిమిషాలు అక్కడే ఆగిపోయామని చెప్పారు. తాము కాస్త ముందే బయలుదేరి ఉంటే, లేదా టీ బ్రేక్ కోసం ఆగకపోయి ఉంటే ఫ్లాష్ ఫ్లడ్ వచ్చిన సమయంలో అదే బ్రిడ్జిపై ఉండేవారమని ఆయన చెప్పారు. తాము ఆగిన ప్రదేశం నుంచి ఆ బ్రిడ్జి కేవలం 6 లేదా 7 నిమిషాల దూరంలోనే ఉందని వివరించారు. తాము ముందుకు వెళ్లి ఉంటే రెండు బ్రిడ్జిల మధ్య చిక్కుకుపోయేవారమని, వెనుక బ్రిడ్జి కూలిపోగా, ముందున్న మరో బ్రిడ్జి కూడా వరదలో కొట్టుకుపోయిందని చెప్పుకొచ్చారు. చివరికి పరిస్థితులు కుదుటపడ్డాక ఆ 22 మంది యాత్రికులు యాత్ర రద్దు చేసుకొని తిరుగుపయనం అయ్యారు.

**సామూహిక ఖననాలు**

నేపాల్‌లో వరదల వినాశనం సృష్టించిన విషాదం రోజురోజుకూ మరింత భయానకంగా మారుతోంది. విపత్తు సంభవించి వారం రోజులు గడుస్తున్నా బురద, శిథిలాల కింద నుంచి మృతదేహాలు బయటపడుతూనే ఉన్నాయి. దీంతో నేపాల్ రాజధాని కాఠ్‌మాండూలోని ప్రధాన ఆస్పత్రులు, శ్మశానాలు మృతదేహాలతో నిండిపోయాయి. కొత్తగా వెలికితీస్తున్న డెడ్‌బాడీలను భద్రపరచడానికి స్థలం లేకపోవడంతో నేపాల్ ప్రభుత్వం కాఠ్‌మాండూలో సామూహిక ఖననాలు ప్రారంభించడం పరిస్థితి తీవ్రతకు అద్దం పడుతోంది. మృతదేహాలు కుళ్లిపోయి అంటువ్యాధులు ప్రబలే ప్రమాదం ఉండటంతో అధికారులు ఈ నిర్ణయం తీసుకోవాల్సి వచ్చింది.

## సుప్రీంకోర్టు కీలక నిర్ణయం

**హైదరాబాద్/అమరావతి** నీట్ పేపర్ లీకేజీని నిరసిస్తూ ఢిల్లీతోపాటు దేశవ్యాప్తంగా జరిగిన ఆందోళనలో పాల్గొన్నవారిపై నమోదైన ఎఫ్ఐఆర్‌లను సుప్రీంకోర్టు రద్దు చేసింది. రాజ్యాంగంలోని ఆర్టికల్ 142ను ఉపయోగించి కోర్టు ఈ నిర్ణయం తీసుకుంది. దీంతో ఆందోళనల్లో పాల్గొన్న యువత, విద్యార్థులకు భారీ ఊరట లభించినట్లైంది. ఈ మేరకు సుప్రీంకోర్టు మంగళవారం నిర్ణయం తీసుకుంది. సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ ఆధ్వర్యంలోని బెంచ్ ఈ తీర్పు వెల్లడించింది. ఢిల్లీ, అసోం, పశ్చిమ బెంగాల్, బిహార్ సహా వివిధ రాష్ట్రాల్లో ఆందోళనలపై నమోదైన ఎఫ్ఐఆర్‌లను కోర్టు కొట్టివేసింది. ఢిల్లీ పరిధిలో జంతర్‌మంతర్ వద్ద జూలై 20–25 వరకు జరిగిన నిరసనలపై 13 ఎఫ్ఐఆర్‌లు నమోదయ్యాయి. అయితే, ఈ ఆందోళనల్లో పాల్గొన్న వారిపై ఎలాంటి కేసులు ఉండవు. కానీ, ఈ నిర్ణయం అందరికీ వర్తించదు. గతంలో క్రిమినల్ కేసులు ఉన్నవారిపై మాత్రం ఎఫ్ఐఆర్‌లు కొనసాగుతాయి. అలా, 2,873 మందిపై నమోదైన ఎఫ్ఐఆర్‌లు మాత్రం కొనసాగుతాయని కోర్టు తెలిపింది. నీట్ ఆందోళనలపై అన్ని రాష్ట్రాల్లో నమోదైన కేసులు కొట్టివేయాలని ప్రభుత్వాలను ఆదేశించింది. మరోవైపు నీట్ పేపర్ లీకేజీ కారణంగా ఆత్మహత్యకు పాల్పడిన విద్యార్థుల కుటుంబాలకు పరిహారం అందించే విషయంపై కూడా సుప్రీంకోర్టు స్పందించింది. పరిహారం అందించేందుకు మూడు నెలల్లో విధి విధానాలు రూపొందిస్తామని ప్రభుత్వం తెలిపినట్లు కోర్టు వ్యాఖ్యానించింది.

## ఎన్‌పీఎస్‌లో భారీ మార్పులు..

నేషనల్ పెన్షన్ సిస్టమ్ (ఎన్‌పీఎస్)లో కీలక మార్పులు రానున్నాయి. పథకాలను ఎలా వర్గీకరించాలి? వాటి వివరాలను ఎలా చూపించాలి? అన్నదానిపై పెన్షన్ నియంత్రణ సంస్థ పీఎఫ్ఆర్‌డీఏ కొత్త నిబంధనలు తీసుకొచ్చింది. ఆగస్టు 28న జారీ చేసిన సర్క్యులర్‌లో ఈ మార్పులను ప్రకటించింది. 2026 అక్టోబర్ 1 నుంచి కొత్త నిబంధనలు అమల్లోకి రానున్నాయి. ఇకపై ఎన్‌పీఎస్ పథకాలను ఈక్విటీ పెట్టుబడి ఆధారంగా ఐదు కేటగిరీలుగా విభజిస్తారు. 80–100 శాతం ఈక్విటీ ఉన్న పథకాలు 'కేటగిరీ–ఏ'లో ఉంటాయి. వీటిని అత్యంత అధిక రిస్క్ ఉన్న 'అగ్రెసివ్ గ్రోత్' పథకాలుగా చూపిస్తారు. 60–80 శాతం ఈక్విటీ ఉన్నవి 'కేటగిరీ–బి'లో ఉంటాయి. వీటిని అధిక రిస్క్ ఉన్న 'హై గ్రోత్' పథకాలుగా పేర్కొంటారు. 35–60 శాతం ఈక్విటీ ఉన్నవి 'కేటగిరీ–సి'లో ఉంటాయి. ఇవి మధ్యస్థ రిస్క్ ఉన్న 'బ్యాలెన్స్‌డ్ గ్రోత్' పథకాలు. 10–35 శాతం ఈక్విటీ ఉన్నవి 'కేటగిరీ–డి'లో ఉంటాయి. వీటిని 'కన్జర్వేటివ్'గా పరిగణిస్తారు. 0–10 శాతం ఈక్విటీ ఉన్నవి 'కేటగిరీ–ఈ'లో ఉంటాయి. ఇవి రుణ ఆధారిత పథకాలుగా ఉంటాయి. ఒక పథకం ఈక్విటీ పరిమితి రెండు కేటగిరీల్లోకి వచ్చేలా ఉండకూడదు. దీంతో పెట్టుబడిదారులు తమ రిస్క్ స్థాయికి తగ్గ పథకాన్ని సులభంగా ఎంచుకోవచ్చు. ఎన్‌పీఎస్‌లో చేరే వారికి మరో మార్పు కూడా ఉంది. అక్టోబర్ 1 నుంచి 'పాయింట్ ఆఫ్ ప్రజెన్స్' (పీఓపీ) ద్వారా కొత్తగా ఎన్‌పీఎస్ ఖాతా తెరిచే వారికి ఒక్కో పీఆర్ఏఎన్‌పై రూ.200 వన్‌టైమ్ ఛార్జీ వసూలు చేస్తారు. ఈ మొత్తాన్ని ఒకేసారి కాకుండా ప్రతి త్రైమాసికానికి రూ.50 చొప్పున యూనిట్లను రద్దు చేసి వసూలు చేస్తారు. పథకాలను ఎంచుకునే ముందు పెట్టుబడిదారులకు మరింత సమాచారం అందేలా పీఎఫ్ఆర్‌డీఏ చర్యలు తీసుకుంది. పథకం పేరు, పెన్షన్ ఫండ్, ప్రారంభ తేదీ, రాబడులు, బెంచ్‌మార్క్, ఛార్జీలు, రిస్క్‌మీటర్, నిర్వహణలో ఉన్న ఆస్తుల వివరాలు ఒకే విధానంలో కనిపించనున్నాయి. అయితే ప్రభుత్వ రంగ ఎన్‌పీఎస్ ఖాతాలకు కొత్త వర్గీకరణ వర్తించదు.

## 'ఎకానమీపై మోదీ చేస్తున్న ప్రచారం 'లెట్స్, కెమెరా, ఇన్‌యాక్షన్' అన్నట్లుగా ఉంది'

ఈ ఏడాది మొదటి త్రైమాసికంలో దేశ జీడీపీ అంచనాలకు మించి 7.8శాతం వృద్ధి నమోదు చేయడంపై ప్రధాని మోదీ హర్షం వ్యక్తం చేయడంపై కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే మండిపడ్డారు. జీడీపీ వృద్ధిని ప్రశంసిస్తూ ప్రధాని మోదీ ఇన్‌స్టాగ్రామ్‌లో వీడియోను షేర్ చేయడంపై దుయ్యబట్టారు. మోదీ ఆర్థిక వ్యవస్థపై చేస్తున్న ప్రచారం కేవలం 'లైట్స్, కెమెరా, ఇన్‌యాక్షన్' అన్నట్లుగా ఉందని విమర్శించారు. సామాన్య ప్రజలు నిరుద్యోగం, ధరల పెరుగుదల, అసమానతలను ఎదుర్కొంటూనే ఉన్నారని ఆరోపించారు. దేశంలో నిరుద్యోగం 50 ఏళ్ల గరిష్ఠ స్థాయికి చేరిందని, 40 శాతం యువ పట్టభద్రులు నిరుద్యోగులుగా ఉన్నారని అన్నారు. ఈ మేరకు ఖర్గే ఎక్స్‌లో పోస్ట్ పెట్టారు. "దేశం జీడీపీ వృద్ధి సంబరాలు జరుపుకుంటోందని నరేంద్ర మోదీ చెబుతున్నారు. ఆ సౌకర్యం ఆయనకు ఉండొచ్చు. కానీ సామాన్యుడికి లేదు! సామాన్య ప్రజలు 3'ఖ'ల భారంతో ఉన్నారు. దానికి మోదీయే బాధ్యులు!. ఆ 3'ఖ'లు ఏంటంటే అనూహ్యమైన నిరుద్యోగం, భరించలేని ధరల పెరుగుదల, అదుపులేని అసమానత!. దేశంలో నిరుద్యోగం 50 ఏళ్ల గరిష్ఠ స్థాయికి చేరింది. 40 శాతం యువ పట్టభద్రులు నిరుద్యోగులుగా ఉన్నారు. 2026 జులై నాటికి 15– 29 ఏళ్ల మధ్య వయసున్న ప్రతి ఆరుగురు యువ భారతీయులలో ఒకరు నిరుద్యోగిగా ఉన్నారు. ప్రతి ఏటా 2 కోట్ల ఉద్యోగాలు ఇస్తామన్న మోదీ వాగ్దానం భగ్నమైంది. రిటైల్ ద్రవ్యోల్బణం 19 నెలల గరిష్ఠానికి చేరింది. చక్కెర, ఉల్లి, టమాటా, పప్పుధాన్యాలు, వంట నూనె, బియ్యం, పాలు, ఇలా ప్రతి నిత్యావసర వస్తువుల ధరలు మండిపోతున్నాయి. పెట్రోల్, డీజిల్, ఎల్‌పీజీ, సీఎన్‌జీ ధరలు సాధారణ ప్రజలకు అందుబాటులోకి లేకుండా పోతున్నాయి. మధ్యతరగతి కుటుంబాలు ఎలాగోలా బతకడానికి పోరాడుతున్నాయి. పేదలు ఆశ వదులుకున్నారు" అలాగే సంపద అసమానతలపై కూడా మోదీ ప్రభుత్వాన్ని మల్లికార్జున ఖర్గే ఎండగట్టారు. బ్రిటిష్ పాలన కంటే దారుణమైన అసమానత దేశంలో ప్రస్తుతం ఉందన్నారు. దేశ మొత్తం సంపదలో 40శాతం ఒక శాతం మంది చేతిలోనే ఉందని పేర్కొన్నారు. స్వతంత్ర భారతదేశ చరిత్రలోనే అత్యంత భారీ స్థాయిలో పేదల నుంచి ధనికులకు సంపద బదిలీని మోదీ ప్రభుత్వం చేసిందని ఆరోపించారు. విచ్చలవిడి ఆశ్రిత పెట్టుబడిదారీ విధానమే కేంద్ర సర్కార్ ఏకైక ఆర్థిక విధానమని ఎద్దేవా చేశారు.

**'తన సన్నిహిత మిత్రుడికి ట్రావెట్ ఏజెంట్‌గా మోదీ'**

"2014 నుంచి మోదీ ప్రభుత్వం రూ. 16 లక్షల కోట్లకు పైగా కార్పొరేట్ రుణాలను మాఫీ చేసింది. అత్యంత దిగ్భ్రాంతికరమైన విషయమేమిటంటే రూ. 22,006 కోట్ల అంగీకరించిన క్లెయిమ్‌లకు గానూ రుణదాతలు కేవలం రూ. 6.5 కోట్లను మాత్రమే తిరిగి పొందగలిగారు. అంటే 99.97శాతం రుణాన్ని వదులుకోవాల్సి వచ్చింది. భారత ప్రధాని మోదీ తన సన్నిహిత మిత్రుడికి వ్యక్తిగత ట్రావెల్ ఏజెంట్‌గా వ్యవహరిస్తున్నారని దేశం చూసింది!. భారతీయులు బంగారం కొనొద్దని, విదేశాలకు వెళ్లొద్దని మోదీ పదేపదే చేసే ఉపన్యాసాలు క్షేత్రస్థాయి వాస్తవాలను తెలియజేస్తున్నాయి. వాస్తవం ఏమిటంటే ప్రజలకు అబద్ధాలు చెప్పే మీ సామర్థ్యం తప్ప మరేమీ మారలేదు!" అని ఖర్గే పేర్కొన్నారు.

**ఆ జీడీపీ వృద్ధి గణాంకాల గారడీయే : జైరాం రమేశ్**

మరోవైపు, కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన జీడీపీ గణాంకాలపై కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జైరాం రమేశ్ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ఈ వృద్ధిని 'గణాంకాల గారడీ'గా అభివర్ణించారు. 'మేక్ ఇన్ ఇండియా' కార్యక్రమం చాలా తక్కువ ఫలితాలను సాధించిందని, కానీ మోదీ ప్రభుత్వ ప్రతిష్టాత్మక 'ఫేక్ ఇన్ ఇండియా' పథకం మాత్రం నిరాటంకంగా కొనసాగుతోందని ఎద్దేవా చేశారు. మోదీ ప్రభుత్వం దేశ దయనీయమైన ఆర్థిక వాస్తవికతను దాచిపెడుతూ జీడీపీ గణాంకాలను తారుమారు చేస్తోందని ఆరోపించారు. ఈ మేరకు జైరాం రమేశ్ ఎక్స్‌లో పోస్ట్ పెట్టారు. "నామమాత్రపు, వాస్తవ జీడీపీల మధ్య వ్యత్యాసం ద్రవ్యోల్బణాన్ని సూచిస్తుంది. అయితే ఆ తేడాను కేవలం 2.3శాతం మాత్రంగా ప్రభుత్వం చూపించింది. కానీ ఈ త్రైమాసికంలో టోకు ధరల సూచీ (డబ్ల్యూపీఐ) ద్రవ్యోల్బణం 9 శాతానికి పైగా ఉంది. ఇది స్పష్టమైన వ్యత్యాసం. ఈ ఏడాది జీడీపీని లెక్కించే పద్ధతిని రెండుసార్లు సవరించిన మోదీ ప్రభుత్వమే ఈ వ్యత్యాసాన్ని సృష్టించింది. మోదీ ప్రభుత్వం నిజాయితీతో కూడిన గణాంకాలను ఇచ్చి ఉంటే వాస్తవ వృద్ధి రేటు చాలా తక్కువగా ఉండేది. ఈ విషయాన్ని మోదీ ప్రభుత్వ మాజీ ప్రధాన ఆర్థిక సలహాదారుతో సహా చాలా మంది గతంలోనే చెప్పారు"

**'ప్రజలకు మోదీ ప్రభుత్వం వారానికో షాక్ ఇస్తోంది'**

పెరుగుతున్న ధరల రూపంలో దేశానికి మోదీ ప్రభుత్వం భారీ షాక్ ఇస్తోందని జైరాం రమేశ్ ధ్వజమెత్తారు. అహంకారపూరిత మోదీ ప్రభుత్వం గణాంకాల గారడీ ద్వారా ప్రజలను తప్పుదోవ పట్టించే పనిలో నిమగ్నమై ఉందని విమర్శించారు. "మోదీ సర్కార్ ప్రతి వారం దేశానికి పెరుగుతున్న ధరల రూపంలో ఒక కొత్త, భారీ షాక్‌ను ఇస్తోంది. ద్రవ్యోల్బణం కేవలం వంటగదికే పరిమితం కాలేదు. ఇంటి నిర్మాణం నుంచి విద్యుత్ పరికరాల వరకు ప్రతి అంశంలోనూ పెరుగుతున్న ఖర్చుల వల్ల పేద, మధ్యతరగతి ప్రజలు ఇబ్బంది పడుతున్నారు" అని జైరాం రమేశ్ ధ్వజమెత్తారు.

# సంక్షేమాభివృద్ధితో సుపరిపాలన

-మొదటిపేజీ తరువాయి
చుట్టడంతో పాటు ప్రజా చైతన్యం, ప్రజా భాగస్వామ్యం కోసం పలు కార్యక్రమాలు అమలు చేశామని తెలిపారు. పేదలు ఆర్థిక ఇబ్బందులు పడకూడదనే ఉద్దేశంతో ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు అందిస్తున్నామని, వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులు, ఇతర వర్గాలకు పెంచిన పెన్షన్లు ఇస్తున్నామని చెప్పారు. ఇప్పటివరకు రూ.73,507 కోట్లను పెన్షన్ల రూపంలో పేదలకు అందించామని, రెండేళ్లలో సంక్షేమ కార్యక్రమాల కోసం రూ.1.50 లక్షల కోట్లు ఖర్చు చేశామని వెల్లడించారు. అభివృద్ధితో పాటు సంక్షేమానికి కూడా సమ ప్రాధాన్యం ఇస్తున్నామని పేర్కొన్నారు. డ్వాక్రా సంఘాల ద్వారా పొదుపు ఉద్యమానికి శ్రీకారం చుట్టి మహిళా సాధికారతకు బాటలు వేశామని, ఏ ఆడబిడ్డా వంట కోసం ఇబ్బందులు పడకూడదనే ఉద్దేశంతో దీపం పథకాన్ని తీసుకొచ్చామని చంద్రబాబు అన్నారు. ప్రస్తుతం దీపం-2.0 ద్వారా ఏడాదికి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు అందిస్తున్నామని, మహిళలు అన్ని రంగాల్లో అగ్రగామిగా ఉండాలనే ఉద్దేశంతో 33 శాతం రిజర్వేషన్లు కల్పించామని చెప్పారు. గత ఏడాది లక్ష మంది డ్వాక్రా మహిళలు ఎంఎస్ఎంఈలుగా ఎదిగారని, ఈసారి లక్ష్యాన్ని మరింత పెంచామని తెలిపారు. డ్వాక్రా మహిళలు తయారు చేసిన ఉత్పత్తులకు స్వయం బ్రాండ్ ద్వారా మార్కెటింగ్ సౌకర్యం కల్పిస్తామని వెల్లడించారు. ఎస్సీలు, ఎస్టీలు, మైనారిటీల్లో ఇంకా ఆర్థిక, సామాజిక వెనుకబాటుతనం ఉందని, వెనుకబడిన వర్గాలను ఆర్థికంగా, సామాజికంగా ముందుకు తీసుకెళ్లేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు. వడ్డెర్లకు మైనింగ్‌లో, గీత కార్మికులకు మద్యం దుకాణాల్లో రిజర్వేషన్లు కల్పించామని, మత్స్యకారులకు వేట నిషేధ సమయంలో రూ.20 వేల ఆర్థిక సాయం అందిస్తున్నామని, చేనేత కార్మికులకు ఉచిత విద్యుత్ ఇస్తున్నామని తెలిపారు. దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న ఎస్సీ వర్గీకరణను అమలు చేసి న్యాయం చేశామని, గిరిజన ప్రాంతాల విద్యార్థులకు శిక్షణ ఇచ్చి పోటీ పరీక్షలు, ఐఐటీ, ఐఐఎం వంటి ఉన్నత విద్యా అవకాశాలకు పంపిస్తున్నామని చెప్పారు. బటన్ నొక్కడం కాదు.. ఇంటింటికీ వచ్చి పెన్షన్ ఇస్తున్నామని చంద్రబాబు అన్నారు. గత పాలకులు బటన్ నొక్కారని, రోడ్లకు గుంతలు పెట్టారని విమర్శించారు. ప్రస్తుతం రాష్ట్రంలో గుంతలు లేని రహదారులు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. స్త్రీశక్తి కార్యక్రమం ద్వారా మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించి ఆర్థికంగా వెసులుబాటు కలిగించామని చెప్పారు. గ్రామంలో ఇంకా పేదలు ఉన్నారంటే ఆ గ్రామానికే అవమానమని, ఆర్థిక అసమానతలు తగ్గించి ప్రతి ఒక్కరూ గౌరవప్రదమైన జీవితం గడిపేలా




ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. పీ4 ద్వారా ప్రజల జీవన ప్రమాణాలు పెంచేందుకు ప్రయత్నిస్తున్నామని తెలిపారు. వెలిగొండ ప్రాజెక్టు ద్వారా కరవు నేలకు కృష్ణా జలాలు అందించామని, శ్రీశైలం మల్లన్న నుంచి మార్కాపురం చెన్నకేశవస్వామి పాదాల వరకు నీరు పారించామని చంద్రబాబు పేర్కొన్నారు. నల్లమల కొండల్లో సొరంగాలు తవ్వి నీటిని తరలించడం తన జీవితంలో ఎనలేని ఆనందాన్ని ఇచ్చిందన్నారు. త్వరలో గోదావరి నీటిని ఎడమ కాలువ ద్వారా ఉత్తరాంధ్రకు తరలించబోతున్నామని, గోదావరి జలాలు తొలుత అనకాపల్లికి, వచ్చే ఏడాది విశాఖకు, ఆ తర్వాత వంశధార ప్రాంతానికి చేరేలా చర్యలు చేపడుతున్నామని చెప్పారు. నదుల అనుసంధానంతో దేశంలోని నీటి సమస్యలను పరిష్కరించాలన్నదే లక్ష్యమని స్పష్టం చేశారు. గత పాలకులు పరిశ్రమలను రాష్ట్రం నుంచి తరిమేశారని, దీనివల్ల యువత భవిష్యత్తు దెబ్బతిందని సీఎం విమర్శించారు. ఇప్పుడు పెద్ద ఎత్తున పెట్టుబడులను రాష్ట్రానికి తీసుకొస్తున్నామని, విద్యుత్ సంస్థలను సమర్థంగా నిర్వహిస్తూ తక్కువ ధరకే విద్యుత్ కొనుగోలు చేస్తున్నామని తెలిపారు. ట్రూ డౌన్ ద్వారా విద్యుత్ ఛార్జీల భారాన్ని తగ్గించామని, ఆక్వా రైతుకు అండగా నిలిచేందుకు విద్యుత్ యూనిట్‌ను రూ.1.50కే అందిస్తున్నామని చెప్పారు. ప్రపంచ మార్కెట్లలో ఇతర దేశాలతో పోటీ పడేలా ఆంధ్రప్రదేశ్ ఆక్వా ఉత్పత్తులను తీర్చిదిద్దాలని అన్నారు. ప్రజా పాలనలో సాంకేతికతను విస్తృతంగా వినియోగించనున్నట్లు పేర్కొంటూ, ఏఐ ట్యూటర్, ఏఐ డాక్టర్ వంటి వ్యవస్థలను ప్రజలకు అందుబాటులోకి తీసుకొస్తున్నామని తెలిపారు. రాష్ట్రంలోని 1.60 కోట్ల కుటుంబాలకు ఆన్‌లైన్‌లో ప్రభుత్వ సేవలు అందించేలా వ్యవస్థను రూపొందించే అంశంపై ప్రభుత్వం ఆలోచన చేస్తోందన్నారు. పీఎం సూర్యఘర్ పథకం కింద ప్రతి ఇంటిపై సౌర విద్యుత్ ప్యానళ్ల ఏర్పాటుపైనా దృష్టి పెట్టామని, నర్సాపురం ప్రాంత అభివృద్ధికి కృషి చేస్తామని చెప్పారు. ఆక్వాకల్చర్ యూనివర్సిటీ, డంప్‌యార్డు, డెల్టా మోడర్నైజేషన్ వంటి కార్యక్రమాలను చేపడతామని తెలిపారు. రాష్ట్రంలో ఎప్పుడు ఎన్నికలు జరిగినా ఎన్డీఏ కూటమికి తిరుగులేదని చంద్రబాబు ధీమా వ్యక్తం చేశారు. స్థానిక సంస్థలు బలంగా ఉంటేనే గ్రామీణ ప్రాంతాల్లో అభివృద్ధి సాధ్యమవుతుందని, ఎమ్మెల్యేలు, ఎంపీలతో పాటు వార్డు సభ్యులు, సర్పంచులు కూడా పాలనలో భాగం కావాలని అన్నారు. అప్పుడే కేంద్రం నుంచి గ్రామీణాభివృద్ధికి నిధులు వచ్చే అవకాశం ఉంటుందని చెప్పారు. స్థానిక సంస్థల ఎన్నికలు జరగకుండా అడ్డుకునే ప్రయత్నాలు చేస్తున్నారని, ఓటమి భయంతోనే ఏకగ్రీవాలు వద్దని గొడ్డలి పార్టీ నేతలు చెబుతున్నారని విమర్శించారు. ఏకగ్రీవాలను ప్రభుత్వాలే ప్రోత్సహించాయని, మున్సిపాలిటీలు, కార్పొరేషన్లలో ఆయారాం-గయారాం పరిస్థితి లేకుండా చైర్మన్లు, మేయర్ల ఎన్నికల్లో మార్పులు తీసుకొచ్చామని అన్నారు. గొడ్డలి పార్టీ నేతలు బీసీ రిజర్వేషన్లను కూడా తగ్గించేశారని ఆరోపించారు. రాష్ట్రంలో స్థానిక సంస్థలకు ఎన్నికలు జరక్కుండా అడ్డుకోవటమే గొడ్డలి పార్టీ ఆలోచన అని, రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధిని అడ్డుకునేందుకు కొందరు ప్రయత్నిస్తున్నారని విమర్శించారు. రాష్ట్రం, దేశం సుభిక్షంగా ఉండాలన్నదే తమ ఆకాంక్ష అని సీఎం స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మంత్రులు నిమ్మల రామానాయుడు, గొట్టిపాటి రవికుమార్, ఉపసభాపతి రఘురామకృష్ణంరాజు, కేంద్ర మంత్రి భూపతిరాజు శ్రీనివాసవర్మ, విప్ బొలిశెట్టి శ్రీనివాస్, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# అక్షర ఆంధ్రకు అద్భుత ఫలితాలు

రాష్ట్రంలో విద్యావ్యవస్థను బలోపేతం చేసి, సంపూర్ణ అక్షరాస్యత సాధించడమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోందని రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేశ్ స్పష్టం చేశారు. 'అక్షర ఆంధ్ర' కార్యక్రమం ఉద్యమంలా సాగుతోందని, దీని ద్వారా వచ్చే ఏడాది సెప్టెంబర్ నాటికి రాష్ట్రాన్ని వంద శాతం అక్షరాస్యత సాధించిన రాష్ట్రంగా నిలపాలని అధికారులకు ఆయన దిశానిర్దేశం చేశారు. ఉండవల్లిలోని తన నివాసంలో మంగళవారం పాఠశాల విద్య, ఇంటర్మీడియట్ విద్య శాఖల ఉన్నతాధికారులతో మంత్రి నారా లోకేశ్ సుదీర్ఘంగా సమీక్షించారు. ఈ సందర్భంగా విద్యావ్యవస్థలో చేపడుతున్న సంస్కరణలు, కార్యక్రమాల పురోగతిని ఆయన సమీక్షించారు. ఈ సమావేశంలో మంత్రి నారా లోకేశ్ మాట్లాడుతూ... 2024 నాటికి రాష్ట్ర అక్షరాస్యత శాతం కేవలం 72.6 శాతంతో దేశంలోనే అట్టడుగున ఉందని, అయితే గత ఏడాదిగా కూటమి ప్రభుత్వం తీసుకున్న చర్యలతో కేవలం ఒక్క ఏడాదిలోనే 25 లక్షల మంది నిరక్షరాస్యులు అక్షరాస్యులుగా మారారని తెలిపారు. ఈ కృషిని కేంద్ర ప్రభుత్వం కూడా అభినందించిందని అధికారులు మంత్రి దృష్టికి తీసుకురాగా, ఆయన హర్షం వ్యక్తం చేశారు. ఇటీవల కేంద్రం విడుదల చేసిన వయోజన విద్య పరీక్షా ఫలితాల్లో రాష్ట్ర అక్షరాస్యత శాతం 10 శాతం పెరిగి 82.1 శాతానికి చేరుకుందని, ఇదే స్ఫూర్తితో 2027 సెప్టెంబర్ నాటికి సంపూర్ణ అక్షరాస్యత సాధించాలని కోరారు. ఇందుకు అనుగుణంగా 2027 మార్చి నాటికి మరో 25 లక్షల మందిని, ఆపై సెప్టెంబర్ నాటికి మిగిలిన 27 లక్షల మందిని అక్షరాస్యులుగా మార్చేందుకు ప్రణాళికలు రూపొందించినట్లు అధికారులు వివరించారు. 11 ప్రభుత్వ శాఖల సమన్వయంతో ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేస్తామని తెలిపారు. ఈ బృహత్ కార్యక్రమంలో స్థానిక శాసనసభ్యులు, ప్రజాప్రతినిధులను భాగస్వాములను చేసి, ప్రజల్లో విస్తృత చైతన్యం తీసుకురావాలని మంత్రి నారా లోకేశ్ సూచించారు.

**బడిబయట పిల్లలందరినీ బడిలో చేర్పించాలి**

పాఠశాల విద్యపై సమీక్షిస్తూ, రాష్ట్రంలో బడిబయట ఉన్న 1,64,821 మంది పిల్లలను గుర్తించి, వారందరినీ పాఠశాలల్లో చేర్పించేందుకు అధికారులు ప్రత్యేక చొరవ చూపాలని మంత్రి నారా లోకేశ్ ఆదేశించారు. ఈ ఏడాది ఇప్పటికే 33 వేల మందిని పాఠశాలల్లో చేర్పించామని, మిగిలిన వారి వివరాలను 'లీప్' యాప్ ద్వారా ప్రధానోపాధ్యాయులకు పంపామని పాఠశాల విద్య డైరెక్టర్ తమీమ్ అన్సారియా తెలిపారు. పిల్లలను



బడికి పంపేలా తల్లిదండ్రులను చైతన్యవంతం చేస్తున్నామని అన్నారు. రాష్ట్రంలో ఉపాధ్యాయుల హాజరు శాతం 98.97 శాతంగా ఉండటంపై సంతృప్తి వ్యక్తం చేసిన మంత్రి, విద్యార్థుల హాజరు శాతాన్ని కూడా పెంచాలని సూచించారు. వరుసగా మూడు రోజులు బడికి రాని విద్యార్థుల తల్లిదండ్రులను పాఠశాలకు పిలిపించి కౌన్సిలింగ్ ఇవ్వాలని, ఈ బాధ్యతను పాఠశాల యాజమాన్య కమిటీలకు అప్పగించాలని స్పష్టం చేశారు.

**ఇంటర్ విద్యలో పురోగతి**

ఈ ఏడాది ఇంటర్మీడియట్ రెండో సంవత్సరంలో మంచి ఉత్తీర్ణత సాధించామని, గత ఏడాదితో పోలిస్తే సుమారు 10 వేల అడ్మిషన్లు పెరిగాయని ఇంటర్మీడియట్ విద్య కమిషనర్ రంజిత్ బాషా తెలిపారు. చదువులో వెనుకబడిన విద్యార్థుల కోసం 'సంకల్ప్ అకడమిక్ సపోర్ట్ ప్రోగ్రామ్' కింద ప్రత్యేక తరగతులు నిర్వహించేందుకు రూట్ మ్యాప్ సిద్ధం చేశామన్నారు. 'తల్లికి వందనం' పథకం ద్వారా ఈ ఏడాది ఇంటర్ విద్యార్థులకు రూ.1051 కోట్లు అందించామని, మొదటి సంవత్సరం విద్యార్థులకు కూడా త్వరలో అందిస్తామని చెప్పారు. ఇంటర్ విద్యార్థులకు సంబంధించి నూరుశాతం అపార్ (ూ్రూ్రూా=) ఐడీ ఇంటిగ్రేషన్ పూర్తి చేయాలని మంత్రి ఆదేశించారు.

**మధ్యాహ్న భోజనం నాణ్యతపై రాజీ లేదు**

మధ్యాహ్న భోజనం పథకం నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ పడేది లేదని మంత్రి నారా లోకేశ్ స్పష్టం చేశారు. నాణ్యతపై ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు 'లీప్' యాప్ ద్వారా ఎప్పటికప్పుడు ఫీడ్‌బ్యాక్ అందించాలని కోరారు. అలాగే, విద్యార్థుల్లో ఒత్తిడి లేని అభ్యసన వాతావరణాన్ని కల్పించడంపై ఉపాధ్యాయులు దృష్టి సారించాలని సూచించారు. ఉపాధ్యాయులకు ఏఐ టూల్స్‌పై శిక్షణ ఇచ్చేందుకు 'ఏఐ సమర్థ్' కార్యక్రమం చేపడుతున్నామని, ఈనెల 5న ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా 192 మంది ఉత్తమ ఉపాధ్యాయులను సన్మానిస్తామని అధికారులు తెలిపారు. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు ఇన్‌సర్వీస్ ఉపాధ్యాయులకు స్పెషల్ టెట్ నిర్వహణ, పదో తరగతి విద్యార్థుల కోసం 'మిషన్ మార్చి-2026'పై కూడా సమావేశంలో చర్చించారు. రాష్ట్రవ్యాప్తంగా 125 కేంద్రాల్లో ఆటిజం సెంటర్లు ఏర్పాటు చేయాలని మంత్రి ఆదేశించారు. ఈ సమీక్షా సమావేశంలో విద్యాశాఖ కార్యదర్శి శ్యామలరావు, సమగ్రశిక్ష స్టేట్ ప్రాజెక్ట్ డైరెక్టర్ బి. శ్రీనివాసరావు, పాఠశాల విద్య మౌలిక సదుపాయాల సంస్థ ఎండీ దీవెన్ రెడ్డి తదితర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## ఓటర్ల జాబితా సవరణ షెడ్యూల్ పొడిగింపు

-మొదటిపేజీ తరువాయి
అర్హులైన వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని సెప్టెంబరు 10వ తేదీ వరకు క్లెయిమ్స్, అభ్యంతరాలకు సంబంధించిన దరఖాస్తులను సమీపంలోని పోలింగ్ కేంద్రాల్లోని బీఎల్వోలకు, సహాయక ఎన్నికల నమోదు అధికారుల కార్యాలయాల్లో లేదా ఎన్నికల నమోదు అధికారుల కార్యాలయాల్లో సమర్పించాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డా. జి. లక్ష్మీశ కోరారు. దరఖాస్తులపై విచారణ నిర్వహించి నిబంధనల మేరకు అక్టోబరు 9న ప్రకటించే తుది ఓటర్ల జాబితాలో అర్హుల పేర్లను చేర్చనున్నట్లు తెలిపారు.

## ఉత్తరాంధ్ర చరిత్రలో అపురూప ఘట్టం

-మొదటిపేజీ తరువాయి
కాలువపై నిర్మించిన రెగ్యులేటర్‌ను ప్రారంభించి నీటిని విడుదల చేస్తారు. అనంతరం ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సభలో ప్రజలను ఉద్దేశించి ప్రసంగిస్తారు. ఈ కార్యక్రమంతో ఉత్తరాంధ్ర సాగునీటి చరిత్రలో ఒక నూతన అధ్యాయం ప్రారంభం కానుంది.

**కొండలు, నదులు దాటిన ఇంజనీరింగ్ అద్భుతం**

గోదావరి జలాలను ఉత్తరాంధ్రకు తరలించడం అనేది ఒక గొప్ప ఇంజనీరింగ్ అద్భుతం. ఈ ప్రయాణంలో పంపా, తాండవ, వరాహ, శారద వంటి నాలుగు నదులను, ఏలేరు కాలువను, తూర్పు కనుమలను దాటాల్సి వచ్చింది. ఇందుకోసం రాష్ట్ర ప్రభుత్వం రూ.4,192 కోట్లు వెచ్చించి అధునాతన సాంకేతికతతో నిర్మాణాలు చేపట్టింది. కొన్నిచోట్ల నదుల ప్రవాహానికి ఎగువన అక్విడెక్టులు, మరికొన్ని చోట్ల ప్రవాహానికి దిగువన సైఫన్లు నిర్మించారు. ముఖ్యంగా ఏలేరు నది గర్భం కింద నుంచి గోదావరి నీటిని తరలించేందుకు సైఫన్‌ను, పంపా నదిపై 30 మీటర్ల లోతు పునాదులతో భారీ అక్విడెక్టును నిర్మించారు. 10,634 క్యూసెక్కుల నీటి ప్రవాహాన్ని తట్టుకునేలా తాండవ నదిపై 447 మీటర్ల పొడవున అక్విడెక్టు నిర్మాణం చేపట్టడం ఈ ప్రాజెక్టు సంక్లిష్టతకు నిదర్శనం.

**లక్షల ఎకరాలకు భరోసా.. భవిష్యత్తుకు మార్గం**

ప్రస్తుతం విడుదల చేస్తున్న నీటితో నాలుగు జిల్లాల పరిధిలో 2.87 లక్షల ఎకరాలకు సాగునీరు, 5.23 లక్షల మందికి తాగునీరు అందనుంది. ఒక్క అనకాపల్లి జిల్లాలోనే 1.50 లక్షల ఎకరాల ఆయకట్టుకు ప్రయోజనం కలగనుంది. దీంతోపాటు జిల్లాలోని 110 చెరువులను నింపేందుకు జలవనరుల శాఖ ప్రణాళికలు సిద్ధం చేసింది. పుష్కర ఆయకట్టు కింద 1.48 లక్షల ఎకరాలు, ఏలేరు కింద 80 వేల ఎకరాలు, పంపా, తాండవ, వరాహ తదితర ఆయకట్టుల కింద మరో 58,000 ఎకరాలకు పైగా భూమి స్థిరీకరణ జరగనుంది. వచ్చే ఏడాది నాటికి ఈ జలాలను విశాఖపట్నం వరకు పొడిగించి, ఆపై ఉత్తరాంధ్ర సుజల స్రవంతికి అనుసంధానించాలన్నది ప్రభుత్వ లక్ష్యం. 213 కిలోమీటర్ల పొడవైన ఈ ఎడమ కాలువ ద్వారా మొత్తం 23.44 టీఎంసీల నీటిని వినియోగంలోకి తెస్తారు. ఈ బృహత్తర ప్రణాళిక పూర్తయితే అనకాపల్లి, విశాఖ, విజయనగరం, పార్వతీపురం మన్యం, శ్రీకాకుళం జిల్లాల్లోని మెట్ట ప్రాంతాలతో సహా మొత్తం 8 లక్షల ఎకరాలకు సాగు, తాగునీరు అంది, ఉత్తరాంధ్ర స్వరూపమే మారిపోనుంది.

## స్థానిక ఎన్నికలకు కసరత్తు

-మొదటిపేజీ తరువాయి
జాబితా తయారీని పూర్తి చేశారు. గరిష్ఠంగా 650 మంది ఓటర్లను మించకుండా ఒక కేంద్రాన్ని ఏర్పాటు చేస్తున్నారు. ఈ మేరకు పోలింగ్ స్టేషన్ల గుర్తింపు ప్రక్రియను వివిధ జిల్లాల కలెక్టర్లు క్షేత్ర స్థాయిలో పూర్తి చేసి రాష్ట్ర ఎన్నికల సంఘానికి నివేదించారు. ఏపీలో పంచాయతీ ఎన్నికలకు 1,36,326 పోలింగ్ స్టేషన్లు గుర్తించినట్టు ఎస్?ఈసీ అనిల్?చంద్ర పునేఠా వెల్లడించారు. మొత్తం గ్రామపంచాయతీలు 13,278 ఉన్నాయని వివరించారు. అందులో వార్డులు 1,33,128 ఉన్నట్లు తెలిపారు. అన్ని జిల్లాలలోనూ సమగ్రంగా జిల్లా కలెక్టర్లు పోలింగ్ స్టేషన్లు నిర్ణయించారని చెప్పారు. వీటిపై జిల్లాలో అన్ని స్థాయిల్లో ఆగస్టు 23 నుంచి 26 వరకు అభ్యంతరాలు, క్లెయిమ్?లు తీసుకున్నారని, తుదిగా ఈ సంఖ్య నిర్ణయించినట్టు అనిల్?చంద్ర పునేఠా పేర్కొన్నారు. మరోవైపు 61 పుర, నగరపాలక సంస్థలు, నగర పంచాయతీల్లో డివిజన్లు, వార్డుల వారీగా ఓటర్ల జాబితాల తయారీ ప్రక్రియ మొదలైంది. సెప్టెంబర్? 3న తుది జాబితాలు ప్రకటిస్తారు. రిజర్వేషన్లు ప్రకటించేందుకు అవసరమైన ఎస్సీ, ఎస్టీ, బీసీల వివరాలను వాటిలో నుంచి గుర్తించనున్నారు. అదేవిధంగా డివిజన్లు, వార్డుల పునర్విభజనపై హైకోర్టులో తాజాగా వేసిన కేసులు, వైఎస్సార్సీపీ సర్కార్?లో పంచాయతీలను నగర పంచాయతీలుగా ఉన్నతీకరించడం, పంచాయతీలు సమీప పుర, నగరపాలక సంస్థల్లో విలీనానికి వ్యతిరేకంగా వేసిన కేసులు కొలిక్కి వచ్చాక మరో 62 నగరాలు, పట్టణాల్లోనూ ఎన్నికలకు అధికారులు ఏర్పాట్లు చేస్తారు. స్థానిక సంస్థల ఎన్నికలకు అదనంగా 1.50 లక్షల బ్యాలట్ బాక్సుల కోసం తెలంగాణ, ఛత్తీస్‌గఢ్, ఒడిశా, తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాల ఎన్నికల కమిషనర్లకు రాష్ట్ర ఎన్నికల కమిషనర్ అనిల్‌చంద్ర పునేఠా లేఖలు రాశారు. ఆంధ్రప్రదేశ్?లో 50వేలకు పైగా బ్యాలట్ బాక్సులు అందుబాటులో ఉన్నాయి. ఒకే నెలలో స్థానికసంస్థలకు వరుసగా ఎన్నికలు నిర్వహించాలంటే 2 లక్షల వరకు బాక్సులు అవసరమని అంచనా. పుర, నగరపాలక సంస్థలు, నగర పంచాయతీల్లో మొదట ఎన్నికలు నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తోంది. ఇందుకోసం రిజర్వేషన్ల ప్రక్రియ పూర్తిచేసి సెప్టెంబర్ రెండోవారంలో రాష్ట్ర ఎన్నికల కమిషనర్‌కు కలెక్టర్ల ద్వారా గెజిట్ నోటిఫికేషన్లు అందించాలన్న యోచనతో ఉన్నట్లు తెలిసింది. అనంతరం ఎన్నికల నిర్వహణకు రాష్ట్ర ఎన్నికల కమిషనర్ నోటిఫికేషన్ ఇవ్వనున్నారు. రెండోదశలో పరిషత్ ఎన్నికలు, మూడోదశలో పంచాయతీ ఎన్నికలకు వెళ్లాలని సర్కార్ భావిస్తున్నట్లు సమాచారం.

## ఇళ్ల నిర్మాణానికి ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్

పేదల సొంతింటి కల సాకారానికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తోంది. ఆర్థిక కారణాల వల్ల నివాస స్థలాలు ఉండి ఇల్లు కట్టుకోలేని వారి ఆశలకు ఇప్పుడు రెక్కలు వచ్చాయి. కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వాల ఆధ్వర్యంలో ప్రధానమంత్రి ఆవాస్ యోజన-పట్టణ పథకం 2.0 కింద ఇళ్లు మంజూరు కానున్నాయి. దీంతో పట్టణాల్లో ఇళ్ల నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం ఆమోదం తెలిపింది. రాష్ట్ర వ్యాప్తంగా తొలి విడతగా 17,912 ఇళ్ల నిర్మాణానికి అనుమతులు మంజూరయ్యాయి. ఇందుకోసం రూ.447.80 కోట్లు విడుదల చేసేందుకు సోమవారం పరిపాలనా అనుమతులు జారీ చేసింది. ఈ ఇళ్ల నిర్మాణానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిపి రూ.2.50 లక్షల ఆర్థిక సహాయాన్ని మంజూరు చేయనున్నాయి. ఇందులో కేంద్రం వాటా రూ.1.50 లక్షలు కాగా, రాష్ట్రం వాటా రూ.లక్షగా ఉంది. అదనంగా వీబీ జీరామ్‌జీ (ఉపాధి హామీ పథకం) కింద రూ.27,000, స్వచ్ఛ భారత్ మిషన్ కింద మరుగుదొడ్డి నిర్మాణానికి రూ.12,000 అదనంగా సమకూరనున్నాయి. మొత్తంగా, ఒక్కో ఇంటి నిర్మాణానికి ప్రభుత్వాలు రూ.2.89 లక్షల మొత్తాన్ని ఇస్తున్నాయి. ఇకపై పీఎంఏవై-2.0 కింద పట్టణ పేదల కోసం కేంద్రం మంజూరు చేసిన ఇళ్లను రాష్ట్ర ప్రభుత్వం లబ్ధిదారులకు సకాలంలో కేటాయించనుంది. కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసిన 17,912 గృహాలను జిల్లాల వారీగా రాష్ట్ర ప్రభుత్వం కేటాయించింది. వీటిలో 15,793 ఇళ్లు పట్టణ స్థానిక సంస్థల (యూఎల్?బీ)ల పరిధిలోకి రాగా, మిగిలిన 2,119 ఇళ్లు పట్టణాభివృద్ధి సంస్థల (యూడీఏ)ల పరిధిలోకి వస్తాయి. అత్యధికంగా అనంతపురం జిల్లాకు 1,387 ఇళ్లు కేటాయించాయి. ఆ తర్వాతి స్థానాల్లో పల్నాడు (1,229), శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు (1,057), వైఎస్సాఆర్ కడప (1,053) జిల్లాలు ఉన్నాయి. పశ్చిమ గోదావరి జిల్లాకు అత్యల్పంగా 212 ఇళ్లు మంజూరు అయ్యాయి. వీటి నిర్మాణానికి ఆయా జిల్లాల కలెక్టర్లు అనుమతులు మంజూరు చేస్తారు. ఇంటి నిర్మాణానికి సంబంధించి కార్పెట్ కనీసం 30 చదరపు మీటర్ల నుంచి గరిష్టంగా 45 చదరపు మీటర్ల మధ్య ఉండాలి. నిర్దేశిత ప్రాంతంలో నిర్మాణానికి వీలుగా ప్రభుత్వం లబ్ధిదారులకు నమూనా డిజైన్లను అందుబాటులో ఉంచుతుంది. లబ్ధిదారులు వారి స్థల పరిస్థితులకు అనువైన డిజైన్‌ను ఎంచుకోవచ్చు.

బుధవారం 2 సెప్టెంబర్ 2026

స్వర్ణసాగరం
జాతీయ తెలుగు దినపత్రిక



RNI : APTEL/26/A2367
OFFICE : 9440352036
SWARNA SAGARAM TELUGU DAILY
స్వర్ణసాగరం
తిరుపతి
తెలుగు దినపత్రిక
చిత్తూరు | నెల్లూరు | అనంతపురం
విలేకరులు కావలెను
సంప్రదించండి : 9440352036

# కురగొండలో ఇంటింటికీ ఎన్టీఆర్ భరోసా పింఛన్లు

## ప్రభుత్వ సంక్షేమం,అభివృద్ధిని ప్రజలకు వివరించిన డాక్టర్ దారా అంకయ్య

**ఓజిలి(స్వర్ణ-సాగరం)సెప్టెంబరు 01:**

ఓజిలి మండలం కురగొండ గ్రామంలో మంగళవారం ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమాన్ని పీఏసీఎస్ అధ్యక్షులు డాక్టర్ దారా అంకయ్య నిర్వహించారు. ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ, నియోజకవర్గ ఇన్‌చార్జి నెలవల సుబ్రహ్మణ్యం ఆదేశాల మేరకు నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఆయన ఇంటింటికీ తిరుగుతూ లబ్ధిదారు లకు పింఛన్లు అందజేశారు.ఈ సందర్భంగా కూటమి ప్రభుత్వం రెండేళ్ల పాలనలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించారు.వృద్ధులు,వితంతువులు,దివ్యాంగులు తదితర అర్హులైన లబ్ధిదారులకు ప్రభుత్వం అందిస్తున్న ఎన్టీఆర్ భరోసా పింఛన్లు సామాజిక భద్రతకు అండగా నిలుస్తున్నాయని పేర్కొన్నారు.పింఛన్లతో పాటు ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ కార్యక్రమాలు పేద, మధ్య తరగతి కుటుంబాలకు ప్రయోజనం చేకూరుస్తున్నా యని దారా అంకయ్య వివరించారు.

**కురగొండ అభివృద్ధికి కోట్ల రూపాయల పనులు**

**ఎమ్మెల్యే విజయశ్రీ సహకారంతో గ్రామంలో మారుతున్న రూపురేఖలు**

కురగొండ గ్రామ అభివృద్ధికి సూళ్లూరుపేట ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ ప్రత్యేక సహకారం అందిస్తున్నారని డాక్టర్ దారా అంకయ్య తెలిపా రు. ఎమ్మెల్యే సహకారంతో కురగొండలో కోట్ల రూపాయల విలువైన అభివృద్ధి పనులు చేపట్టినట్లు ఆయన ప్రజలకు వివరించారు.రోడ్లు, మౌలిక వసతులు, ప్రజల అవసరాలకు సంబం ధించిన అభివృద్ధి పనులకు ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని పేర్కొన్నారు. ప్రభుత్వ సంక్షేమంతో పాటు గ్రామాల అభివృద్ధికి సమాన ప్రాధాన్యత ఇస్తూ ముందుకు సాగుతున్నామని ఆయన తెలిపారు.

**ప్రజల ముంగిటకే సంక్షేమం...ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరువ చేస్తున్న దారా అంకయ్య**



ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరేలా క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించాల్సిన బాధ్యత నాయకులు, కార్యకర్తలపై ఉందని దారా అంకయ్య పేర్కొన్నారు.ఈ కార్యక్రమం లో మహిళా అధ్యక్షురాలు పద్మమ్మ,టీడీపీ నాయకులు బద్దెలు రవి,రాగిమణి,కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

# “వైసిపి పాలనలో” ఇరిగేషన్ , అగ్రికల్చర్ ఆర్ అండ్ బి శాఖలు “నిర్వీర్యం”







## కూటమిపాలన లో గాడిన పడ్డాయి తోటపల్లి పంచాయతీ లో ఎమ్మెల్యే సోమిరెడ్డి

**తోటపల్లి గూడూరు స్వర్ణ సాగరం సెప్టెంబర్ 1**

వైకాపా ఐదు సంవత్సరాల పాలనలో ప్రధానంగా అత్యంత ప్రాముఖ్యత కలిగి అవసరమైన ఇరిగేషన్, అగ్రికల్చర్ రోడ్లు భవనాల శాఖలు నిర్వీర్యానికి గురైనట్లు సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి విమర్శించారు. మంగళవారం మండలంలోని తోటపల్లి పంచాయతీ కామాక్షి నగర్ లోఎన్ టి ఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కూటమి రెండేళ్ల పాలనపై నమ్మకం కార్యక్రమంలో మాజీ ఎంపీ తిరుపతి టిడిపి పార్లమెంటరీ అధ్యక్షురాలు పనబాక లక్ష్మి తో కలిసి వివిధ కార్యక్రమాలలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్థానిక నేత పార్టీ క్రమశిక్షణకు కట్టుబడి గ్రామాభివృద్ధిలో తనకంటూ ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డికి దగ్గరైన తోటపల్లి రామ్మోహన్ నాయుడు గ్రామ నేతలు కార్యకర్తలు అభిమానుల ఆధ్వర్యంలో ఎమ్మెల్యేకు ఎంపీకి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా సోమిరెడ్డి తన సహజ ధోరణిలో

మాట్లాడుతూ వైకాపా పాలనలో ఇరిగేషన్ అగ్రికల్చర్ ఆర్ అండ్ బి శాఖలు పూర్తిగా వైఫల్యం చెందినట్లు విమర్శించారు. కూటమిపాలనలో ఆ శాఖలను గాడిలో పెట్టడం జరిగిందన్నారు. తోటపల్లిలో టిడిపి పాలన లో జరిగిన అభివృద్ధి అదేవిధంగా గ్రామస్తులు నేతలు కామాక్షి నగర్ లో పంచాయతీ భవనం కమ్యూనిటీ హాల్ స్మశానానికి రోడ్డు నిర్మాణం సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తెచ్చారు. ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర నేత బొమ్మి సురేంద్ర మండల పార్టీ అధ్యక్షులు కొణతం రఘు బాబుజాఫర్ సాహెబ్ కెనాల్ డిస్ట్రిబ్యూటరీ చైర్మన్ సోమిరెడ్డి శ్రీనివాసులు రెడ్డి తోటపల్లి గూడూరు సహకార బ్యాంక్ అధ్యక్షులు సన్నారెడ్డి సురేష్ రెడ్డి విజయ డైరీ డైరెక్టర్ కోడూరు శ్రీనివాసుల రెడ్డి రాష్ట్ర నూర్ భాషా దూదేకుల సంఘం కార్పొరేషన్ డైరెక్టర్ షేక్ అల్తాఫ్

ప్రధాన కార్యదర్శి మన్నెంజితేంద్ర తోటపల్లి స్థానిక నేతలుషేక్ ఖాదర్ బాషా బందెల రాజేష్‌దారా వెంకటేశ్వర్లు కాకాని శ్రీనివాసులు ఈదూరుశివయ్య పర్వత చిన్నయ్య పూనమల్లి రామారావు తోటపల్లి సుమన్ తోటపల్లి సుబ్బయ్య జోగి సుబ్బయ్య ఇంగిలాల ప్రసాద్ తదితర నేతలు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు

# సుస్థిర గ్రామాభివృద్ధికి ప్రణాళికలే మార్గదర్శకం

## వీపీఆర్‌పీపై వీఓఏలకు ప్రత్యేక శిక్షణ..పేదరిక నిర్మూలనే లక్ష్యంగా కార్యాచరణ

## ప్రతి కుటుంబ అవసరాలను గుర్తించి అభివృద్ధి బాటలో గ్రామాలు: సెర్ప్ ఏపీఎం ఎస్. పద్మమ్మ






**ఓజిలి,(స్వర్ణ-సాగరం)సెప్టెంబరు01:**

గ్రామీణ ప్రాంతాల సమగ్ర అభివృద్ధికి సుస్థిర ప్రణాళిక లు ఎంతో కీలకమని సెర్ప్ సహాయ ప్రాజెక్టు అధికారి ఎస్. పద్మమ్మ తెలిపారు. ఓజిలి మండల మహిళా సమాఖ్య కార్యాలయంలో వీఓఏలకు వీపీఆర్‌పీ (విలేజ్ పావర్టీ రిడక్షన్ ప్లాన్)పై ప్రత్యేక శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఏపీఎం పద్మమ్మ మాట్లాడుతూ గ్రామ స్థాయిలో ప్రతి సంఘ సభ్యురాలి అవసరాలు, కనీస హక్కులు, జీవనోపాధి అవకాశాలను గుర్తించి సమగ్రంగా ప్రణాళికల్లో పొందుపరచాలని సూచించారు.గ్రామాల అభివృద్ధికి కేవలం నిధులు మాత్రమే కాకుండా పక్కా ప్రణాళిక, ప్రజల భాగస్వామ్యం ఎంతో అవసరమని ఆమె పేర్కొన్నారు.గ్రామ సమైక్య స్థాయిలో రూపొందించే ప్రణాళికలను ప్రభుత్వ ఆస్తులు, సంక్షేమ పథకాలు, అందుబాటులో ఉన్న వనరులతో అనుసంధానం చేసి సమగ్ర అభివృద్ధికి బాటలు వేయాలని తెలిపారు.అన్ని గ్రామ సమైక్యాల ప్రణాళికలను క్రోడీకరించి గ్రామసభ ముందుంచి ఆమోదం పొందిన అనంతరం సంబంధిత శాఖల సమన్వయంతో అమలు చేయాలని వివరించారు.ఈ విధానంతో గ్రామాల్లో దీర్ఘకాలిక అభివృద్ధి సాధించడంతో పాటు గ్రామీణ పేదరిక నిర్మూలనకు మరింత తోడ్పాటు అందుతుందని అన్నారు.ప్రతి గ్రామానికి అవసరమైన నాలుగు రకాల ప్రణాళికలను రూపొందించేలా వీఓఏలు, వీవో ఓబీలు బాధ్యతాయుతంగా పనిచేయాలని పిలుపునిచ్చారు.వీపీఆర్‌పీ రూపకల్పనలో మహిళా సంఘాల పాత్ర అత్యంత కీలకమని, వారి సూచనలు గ్రామాభివృద్ధికి దిశానిర్దేశం చేస్తాయని పేర్కొన్నారు.శిక్షణ కార్యక్రమం లో ప్రధాన కమిటీల ఏర్పాటు,వాటి విధులు బాధ్యత లు, ప్రణాళిక తయారీ దశలపై వీఓఏలకు అవగాహన కల్పించారు.గ్రామాల అభివృద్ధిలో ప్రతి ఒక్కరి భాగస్వామ్యంతోనే సుస్థిర మార్పుసాధ్యమవుతుందని అధికారులు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏపీఎం ఎస్. పద్మమ్మతో పాటు సీసీలు,అకౌంటెంట్,వీఓఏలు పాల్గొన్నారు.

# “విద్యార్థుల” “అభ్యున్నతికి” చదువుతోపాటు “గమ్యం” ప్రధానం

## జడ్పీ హైస్కూల్ పూర్వ విద్యార్థి ఈదూరుసురేష్

## 1996-1997 టెన్త్ క్లాస్ పూర్వ విద్యార్థులు ఫ్యాన్లు బహుకరణ





**తోటపల్లి గూడూరు స్వర్ణ సాగరం సెప్టెంబర్ 1**

విద్యార్థుల అభ్యున్నతికి చదువుతోపాటు తాము ఎంచుకున్న గమ్యం ప్రధానమని మండలంలోనితోటపల్లి గూడూరుజడ్పీ హైస్కూల్ 1996 మరియు 1997 టెన్త్ క్లాస్ పూర్వ విద్యార్థులు మంగళవారం సమావేశమైనారు.ఈ సందర్భంగా పాఠశాలకు 12ఫ్యాన్లు బహుకరించారు.ఈ సందర్భంగా పూర్వ విద్యార్థి ప్రస్తుత పోలీస్ శాఖలోపనిచేస్తున్న ఈదూరుసురేష్ మాట్లాడుతూవిద్యార్థుల భవితవ్యానికి తల్లిదండ్రులతో పాటు గురువులు ప్రధానమన్నారు.గురువుల శిక్షణలో ప్రస్తుతం తాము చదువుకున్న పాఠశాల నుంచి ఉన్నతమైన గౌరవప్రదమైన ఉద్యోగాలు ఇతర వృత్తులలో రాణిస్తున్నామని తెలిపారు.ప్రతి విద్యార్థికి లక్ష్యం ఉండాలని గమ్యం ఎంచుకొని సన్మార్గంలో ఉన్నత శిఖరాలకు చేరాలన్నారు.తాము చదువుకున్న పాఠశాల ద్వారా సమాజంలోప్రతి విద్యార్థి ఉన్నత శిఖరాలకు చేరాలన్నారు.పూర్వ విద్యార్థుల ద్వారా పాఠశాలకు అవసరమైన ఫ్యాన్లు అందజేయడం ఎంతో సంతోషం కలిగిస్తుందని ఉపాధ్యాయులు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల పూర్వ విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు

# తోటపల్లి పంచాయతీలో ఎమ్మెల్యే సోమిరెడ్డికి ఘన స్వాగతం పలికిన టిడిపి స్థానిక నేతలు





**తోటపల్లి గూడూరు స్వర్ణసాగరంసెప్టెంబర్1**

మండలంలోని తోటపల్లి పంచాయతీ కామాక్షి నగర్ లో మంగళవారం సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ఎంపీ పనబాక లక్ష్మి పర్యటన సందర్భంగా స్థానిక నేత ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డికి విధేయులు గ్రామాభివృద్ధిలో తనకంటూ గుర్తింపు తెచ్చుకున్న తోటపల్లి రామ్మోహన్ నాయుడు స్థానిక నేతలు షేక్ ఖాదర్ బాషా దారా శ్రీనివాసులు బందెల రాజేష్ కే శ్రీనివాసులు ఈదూరుశివయ్య పి చిన్నయ్య పూనమల్లి రామారావుతోటపల్లి సుమన్ తోటపల్లి సుబ్బయ్య జోగి సుబ్బయ్య ఇంగిలాల ప్రసాద్ లుస్వాగతం పలికిన వారిలో ఉన్నారు

# ఐరాలలో శ్రీకృష్ణ యాదవ గొర్రెల సహకార సంఘం కమిటీ ఏర్పాటు

**ఐరాల, స్వర్ణ సాగరం సెప్టెంబర్ 1 :**



ఐరాల,జిల్లా కలెక్టర్ మరియు సంయుక్త సంచాలకులు చిత్తూరు వారి ఆదేశాల మేరకు శ్రీ వేణుగోపాలకృష్ణ గొర్రెలు మరియు మేకల పెంపకదారుల సహకార సంగం పెద్ద గొల్ల పల్లె ఐరాల రెవిన్యూ మండలం సంబంధించిన సహకార సంఘంనకు ప్రాంతీయ పశువైద్యశాల ఐరాల నందు ఎన్నికలు నిర్వహించడమైనది.ఇందులోని సంగం సభ్యులు అధ్యక్షుడిగా.యం . పెద్ద రెడ్డప్ప మరియు ఉపాధ్యక్షులుగా పి . గుర్రప్ప ను ఏకగ్రీవంగా ఎన్నుకోబడినది. ఎన్నికల నిర్వహణ అధికారులుగా పశు వైద్య ఇన్చార్జి అధికారి పశు వైద్య అధికారి తవణంపల్లి మరియు సహాయ సంచాలకు డాక్టర్ ఎస్.రెడ్డప్ప రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగినది.

# రోజూ బడికొస్తే.. కిడ్డీ బ్యాంకులో రూపాయి జమ..

## చదువుకు హాజరు.. భవిష్యత్తుకు పొదుపు..హెచ్ఎం సార్ ఐడియా అదిరింది..

**స్వర్ణ సాగరంచేజర్ల, సెప్టెంబరు1**



పిల్లల్లో పొదుపు అలవాటుతో పాటు క్రమ శిక్షణ, నిత్య హాజరు పెంపొందించేందుకు చేజర్ల మండలం బిల్లుపాడు పాఠశాల ప్రధానోపాధ్యాయులు బోయిళ్ళ పార్థవ కొండారెడ్డి చేపట్టిన వినూత్న కార్యక్రమం విద్యార్థులకు స్ఫూర్తిదాయకంగా నిలుస్తోంది. గత ఏడాది నుంచి పాఠశాలలో నిర్వహిస్తున్న కిడ్డీ బ్యాంక్ ద్వారా విద్యార్థులు క్రమంగా నగదును పొదుపు చేస్తుండగా, ప్రస్తుతం వారి ఖాతాల్లో ఇప్పటికే రూ.10 వేలకుపైగా పొదుపు కావడం విశేషం.విద్యార్థులు ప్రతిరోజూ పాఠశాలకు హాజరయ్యేలా ప్రోత్సహించాలనే ఉద్దేశంతో ప్రధానోపాధ్యాయులు బి.పి. కొండారెడ్డి ప్రత్యేక ఆలోచనకు శ్రీకారం చుట్టారు. ఒక్క రోజు కూడా సెలవు పెట్టకుండా నెలలోని అన్ని పనిదినాలకు పాఠశాలకు హాజరయ్యే విద్యార్థులకు, ఒక్కో పనిదినానికి రూ.1 చొప్పున వారి కిడ్డీ బ్యాంకులో జమ చేస్తామని ప్రకటించారు.ఈ ప్రోత్సాహక కార్యక్రమానికి విద్యార్థుల నుంచి మంచి స్పందన లభించింది. ఆగస్టు నెలలో పాఠశాలలో మొత్తం 21 పనిదినాలు ఉండగా, ప్రాథమిక పాఠశాల నుంచి 21 మంది, హైస్కూల్ నుంచి 21 మంది కలిపి మొత్తం 42 మంది విద్యార్థులు ఒక్కరోజు కూడా సెలవు పెట్టకుండా పాఠశాలకు హాజరయ్యారు.దీంతో ఒక్కో విద్యార్థికి రూ.21 చొప్పున, 42 మంది విద్యార్థులకు కలిపి రూ.882 ప్రోత్సాహక నగదును హైస్కూల్ కిడ్డీ బ్యాంక్ నిర్వహిస్తున్న టీచర్ రూప లావణ్య కు అందజేశారు. ఈ మొత్తాన్ని సంబంధిత విద్యార్థుల కిడ్డీ బ్యాంక్ ఖాతాల్లో జమ చేయనున్నారు.విద్యార్థుల్లో ఈ స్ఫూర్తి మరింత కొనసాగాలనే ఉద్దేశంతో సెప్టెంబర్ నెలలోనూ ప్రధానోపాధ్యాయులు మరోసారి ప్రోత్సాహకాన్ని ప్రకటించారు. సెప్టెంబర్‌లో 23 పనిదినాలు ఉండగా, ఈ 23 రోజులూ ఒక్కరోజు కూడా సెలవు పెట్టకుండా పాఠశాలకు హాజరయ్యే విద్యార్థులు ఎంతమంది ఉన్నా, వారికి రోజుకు రూ.1 చొప్పున మొత్తం 23 రూపాయలను కిడ్డీ బ్యాంకులో జమ చేస్తామని తెలిపారు.విద్యార్థులకు చిన్న వయసు నుంచే పొదుపు విలువను తెలియజేయడంతో పాటు, పాఠశాలకు క్రమం తప్పకుండా హాజరు కావడం, సమయపాలన పాటించడం వంటి మంచి అలవాట్లను పెంపొందించేందుకు ఈ కార్యక్రమం ఎంతో ఉపయోగపడుతుందని పాఠశాల వర్గాలు పేర్కొంటున్నాయి.”పిల్లలకు డబ్బు విలువ, పొదుపు అలవాటు తెలియాలి. అదే సమయంలో ప్రతిరోజూ పాఠశాలకు రావడం వారి విద్యాభివృద్ధికి ఎంతో అవసరం. అందుకే హాజరును పొదుపుతో అనుసంధానం చేసి వారిని ప్రోత్సహిస్తున్నాం” అని ప్రధానోపాధ్యాయులు బోయిళ్ళ పార్థవ కొండారెడ్డి తెలిపారు.చిన్న మొత్తమే అయినప్పటికీ, పిల్లల్లో ‘రోజూ బడికి రావాలి.. పొదుపు చేయాలి.. భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలి’ అనే ఆలోచనను పెంపొందించే ఈ కార్యక్రమం పలువురి ప్రశంసలు అందుకుంటోంది.

swarna sagaram_Swarna sagaram.qxd 9/1/2026 10:02 PM Page 2



# ఆపన్నలకు ఆసరాగా ఎన్టీఆర్ భరోసా పింఛన్లు

## మాజీ మండల అధ్యక్షుడు ఆంజనేయ రెడ్డి



స్వర్ణ సాగరం రామకుప్పం సెప్టెంబర్ 1

రాష్ట్రంలో లక్షలాదిమంది జీవితాల్లో వెలుగు నింపుతున్న ఎన్టీఆర్ సామాజిక పింఛన్లు వారి జీవితాల్లో వెలుగులు నింపుతోందని మాజీ ఎంపీపీ, మాజీ మండల పార్టీ అధ్యక్షుడు ఆంజనేయ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం రామకుప్పం మేజర్ గ్రామపంచాయతీలో యూనిట్ ఇంచార్జ్ సీతాపతి, పంచాయతీ పార్టీ అధ్యక్షుడు విజయ్ కుమార్ రెడ్డిలు ఆధ్వర్యంలో ఎన్టీఆర్ భరోసా పింఛన్లను పంపిణీ చేశారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేదలు, వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులకు అండగా నిలవడమే తెలుగుదేశం ప్రభుత్వ లక్ష్యమని వారు తెలిపారు. రాష్ట్రంలో చంద్రబాబు నాయుడు గారి నాయకత్వంలో ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పాలన సాగుతోందని అన్నారు. గత ప్రభుత్వం పింఛన్లను నిర్లక్ష్యం చేస్తే, మా ప్రభుత్వం వచ్చాక రూ.4000 నుంచి రూ.7000 వరకు పెంచి, ప్రతి నెల 1వ తేదీనే ఇంటి వద్దకే అందిస్తున్నామని, ఇది చంద్రబాబు గారి చిత్తశుద్ధికి నిదర్శనమని అన్నారు. పేదల కష్టాల్లో తోడుగా, సంక్షేమంలో ముందుగా ఉంటామని ఆయన స్పష్టం చేశారు. రామకుప్పం మండలాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీలు అల్లి శ్రీను, టీవీ రవి, నియోజకవర్గ తెలుగు యువత ప్రధాన కార్యదర్శి అవినాష్ రెడ్డి, మైనార్టీ నేతలు సలాం సాబ్, నియూ సాబ్, మండల మైనార్టీ సెల్ అధ్యక్షుడు ఆదిల్, బూత్ కోఆర్డినేటర్లు మంజునాథ్, బాలు, చలం, చాంద్ భాషా, సుబ్బన్న, చలపతి, లక్ష్మీనారాయణ, రమేష్ మరియు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుని కలిసిన తిరుపతి పార్లమెంటు యువత అధికార ప్రతినిధి అవసరం సురేష్ రెడ్డి

స్వర్ణ సాగరం కె వి బి పురం:





నేన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి విజనరీ వున్న నాయకులు బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి రాష్ట్ర అభివృద్ధి ప్రదాత అపర భగీరథుడు తెలుగుదేశం జాతీయ అధ్యక్షులు కార్యకర్తల కుటుంబానికి అండగా నిలిచి వుండే అబిమానమైన నారా చంద్రబాబు నాయుడు కలిసిన సందర్భంగా హౌస్ హోల్డ్ మ్యాపింగ్ లో తెలుగుదేశం కుటుంబ సభ్యులను మరియు కోంత మంది కుటుంబాలు వేరే అయిన రేషన్ కార్డులు విడి విడి గా వున్న మ్యాపింగ్ లో ప్రభుత్వ ఉద్యోగులను కలపడం వలన అర్హులైన కోంత మంది కీ ప్రభుత్వ పథకాలు అందడం లేదు అని తెలిపాను వేంటనే కలెక్టర్ గారి ని పిలిచి అడిగి తెలుసుకున్నారు కలెక్టర్ కూడా అవును సార్ పాత పద్ధతి నే కొనసాగిస్తున్నము అని తెలిపారు వెంటనే స్పందించి పద్ధతి మార్చండి అని తెలియజేశారు సార్ మా నాన్న అవసరం బాలకృష్ణ రెడ్డి తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గా 18 సంవత్సరాలు పని చేశారు నేను కూడా పార్టీ కి విధేయుడు గా పనిచేస్తున్నను అని తెలియజేయగా వెరీ గుడ్ గుడ్ ఫ్యుచర్ అని నా బుజం చెప్పినారు

# పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలకు సత్యవేడు సిద్ధం....!

## పోలీస్ అనుమతుల కోసం సత్యవేడు ఎస్ఐని కలిసిన జనసేన నాయకులు...!



స్వర్ణ సాగరం సత్యవేడు

తిరుపతి జిల్లా సత్యవేడు పట్టణంలో నేడు జనసేన పార్టీ అధినేత, ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్య మంత్రి శ్రీ పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలను సెప్టెంబర్ రెండు న సత్యవేడు హెడ్క్వార్టర్స్‌లో ఘనంగా నిర్వహించేందుకు జనసేన పార్టీ శ్రేణు లు సిద్ధమవుతున్నాయి. జన్మదిన వేడుకలను విజ యవంతంగా నిర్వహించేందుకు పార్టీ నా యకు లు, కార్యకర్తలు ప్రత్యేక ఏర్పాట్లు నిర్వ హించారు. ఈ నేపథ్యంలో కార్యక్రమానికి అవసరమైన అనుమతులు, పోలీస్ శాఖ సహకారం కోసం జనసేన నాయకులు సత్యవేడు పోలీస్ స్టేషన్ ఎస్ఐ శ్రీ సాయినాథ్ చౌదరిని మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలకు పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరయ్యే అవకాశం ఉన్నందున కార్యక్రమం ప్రశాంతంగా, ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా సజావుగా నిర్వహించేందుకు పోలీస్ శాఖ సహకారం ఎంతో అవసరమని తెలిపారు. కార్యక్రమం సందర్భంగా శాంతిభద్రతలకు ఎలాంటి విఘాతం కలగకుండా, ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా, ట్రాఫిక్‌కు అంతరాయం లేకుండా పోలీస్ శాఖ సూచనలు, నిబంధనలను పూర్తిగా పాటిస్తూ వేడుకలను నిర్వహిస్తామని స్పష్టం చేశారు. జనసేన అధినేత పవన్ కళ్యాణ్ సేవా స్ఫూర్తి, ప్రజా సమస్యలపై ఆయన పోరాట పటిమను గుర్తుచేసుకుంటూ జన్మదిన వేడుకలను ఉత్సాహభరిత వాతావరణంలో నిర్వహించేందుకు జనసేన శ్రేణులు సమాయత్తమవుతున్నాయి. నేడు సత్యవేడు వేదికగా జరిగే జన్మదిన వేడుకలను విజయవంతం చేసేందుకు పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు సమన్వయంతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.

# ఆలయ కుంభాభిషేక మహోత్సవ వేడుకలు

పెళ్ళకూరు స్వర్ణసాగరం సెప్టెంబర్1.



మండల కేంద్రమైన పెళ్ళకూరులో ఉన్న శ్రీదేవి భూదేవి సమేత శ్రీ చెన్నకేశవ స్వామి ఆలయం నందు మంగళవారం 13వ వార్షికోత్సవ వేడుకలను స్థానికులు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఆలయ ప్రాంగణమంతా చలో పందేళ్లు మామిడి తోరణాలతో అలంకరించి స్వామి వాళ్లకు అభిషేక పూజలు చేశారు. మంగళ వాయిద్యములు మేళతాళాలు నడుమ వేద పండితుల మంత్రంలతో స్వామివార్లకు ధూప దీప నైవేద్యముల సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు.

# విద్యార్థుల భోజనం నుంచి బోధన వరకు.. పాఠశాలలో ఎమ్మెల్యే విజయశ్రీ ఆకస్మిక తనిఖీ

## మధ్యాహ్న భోజనం నాణ్యతపై ఆరా..విద్యార్థులతో నేరుగా మాట్లాడిన ఎమ్మెల్యే

## విద్యార్థుల ఆరోగ్యం, భద్రతకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలి: డా. నెలవల విజయశ్రీ

## ప్రభుత్వ పాఠశాలల బలోపేతమే లక్ష్యం..క్షేత్రస్థాయిలో పరిశీలించిన ఎమ్మెల్యే





నాయుడుపేట (స్వర్ణ-సాగరం), సెప్టెంబరు 01:

విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలు, భోజన నాణ్యతను స్వయంగా పరిశీలించేందుకు సూళ్లూరుపేట ఎమ్మెల్యే డా. నెలవల విజయశ్రీ క్షేత్రస్థాయిలో ఆకస్మిక తనిఖీ చేపట్టారు.

నాయుడుపేట పట్టణం తుమ్మూరు సమీపంలోని జడ్పీ బాయ్స్ హైస్కూల్, హైస్కూల్ ప్లస్‌ను మంగళవారం మధ్యాహ్న భోజన సమయంలో ఎమ్మెల్యే సందర్శించారు.ఈ సందర్భంగా మధ్యాహ్న భోజన పథకం అమలు తీరు, విద్యార్థులకు అందిస్తున్న ఆహారం నాణ్యత, మెనూ ప్రకారం భోజనం అందుతున్న విధానం, వంటశాల పరిశుభ్రత తదితర అంశాలను ఎమ్మెల్యే నిశితంగా పరిశీలించారు.అనంతరం విద్యార్థులతో నేరుగా మాట్లాడిన డా. నెలవల విజయశ్రీ వారి చదువులు, పాఠశాలలో అందుతున్న వసతులు, భోజనం నాణ్యతపై వివరాలు అడిగి తెలుసుకున్నారు.విద్యార్థుల ఆరోగ్యం భవిష్యత్తుకు పునాది అని, వారికి అందించే భోజనంలో నాణ్యత, పరిశుభ్రత విషయంలో ఎలాంటి నిర్లక్ష్యానికి తావు ఉండకూడదని ఎమ్మెల్యే స్పష్టం చేశారు.పాఠశాల పరిసరాల పరిశుభ్రతతో పాటు విద్యార్థుల విద్యాభివృద్ధి, ఆరోగ్యం, భద్రతపై ఉపాధ్యాయులు, సిబ్బంది ప్రత్యేక శ్రద్ధ చూపాలని సూచించారు.ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాలు మెరుగుపరచడం, విద్యార్థులకు మెరుగైన వాతావరణం కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే పేర్కొన్నారు. విద్యార్థుల సమస్యలను తెలుసుకుని వాటి పరిష్కారానికి కృషి చేయడమే తన బాధ్యతగా భావిస్తున్నానని డా. నెలవల విజయశ్రీ తెలిపారు.ఈ ఆకస్మిక తనిఖీ ద్వారా పాఠశాలల్లో అమలవుతున్న కార్యక్రమాలపై ఎమ్మెల్యే ప్రత్యక్ష పర్యవేక్షణకు ప్రాధాన్యత ఇస్తున్నారనే విషయం స్పష్టమైంది.ఈ కార్యక్రమంలో నాయుడుపేట పట్టణ టీడీపీ అధ్యక్షులు షేక్ రఫీ, ప్రధాన కార్యదర్శి అవధానం సుధీర్, శ్రీ పోలేరమ్మ ఆలయ కమిటీ చైర్మన్ నానబాల సుబ్బారావు, టీడీపీ నాయకులు నిత్యా కృష్ణారెడ్డి, జి.వి.ఆర్. నాయుడు, జువ్వలపాటి మస్తాన్, పలుకూరు ముత్యాలయ్య, ఇమ్మిడిశెట్టి వెంకటేశ్వర్లు, చిట్టేటి రేవతి, పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# పొదలకూరు పోలేరమ్మ జాతరకు శ్రీకారం

## తొలి చద్ది కార్యక్రమంతో ప్రారంభమైన జాతర ప్రక్రియ

## అమ్మవారి దున్నపోతుకు ఆచార సంప్రదాయాలతో పూజలు.. పండుగ వాతావరణంలో గ్రామం

స్వర్ణ సాగరంపొదలకూరు సెప్టెంబర్ 1

గ్రామ ప్రజల ఆరాధ్య దైవంగా కొలిచే శ్రీ పోలేరమ్మ తల్లి జాతర మహోత్సవానికి మంగళవారం సంప్రదాయబద్ధంగా శ్రీకారం చుట్టారు. వచ్చే నెల 6, 7, 8 తేదీల్లో మూడు రోజులపాటు వైభవంగా నిర్వహించనున్న జాతరలో భాగంగా తొలి చద్ది కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. దీంతో గ్రామంలో జాతర ప్రక్రియ అధికారికంగా ప్రారంభమైందని భక్తులు భావిస్తున్నారు.

**ఆచార సంప్రదాయాలతో తొలి చద్ది...**జాతరలో అత్యంత ప్రాధాన్యత కలిగిన తొలి చద్ది కార్యక్రమాన్ని గ్రామ పెద్దలు, ఆలయ నిర్వాహకులు, భక్తులు సంప్రదాయబద్ధంగా నిర్వహించారు. ముందుగా పోలేరమ్మ అమ్మవారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించి పట్టు వస్త్రాలు, పూలు, పండ్లు సమర్పించారు. అనంతరం నైవేద్యాలు సమర్పించి అమ్మవారిని భక్తిశ్రద్ధలతో కొలిచారు.జాతరలో ప్రత్యేక ప్రాధాన్యత కలిగిన అమ్మవారి దున్నపోతుకు ఆచార సంప్రదాయాల ప్రకారం పూజలు నిర్వహించడం కార్యక్రమంలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. తరతరాలుగా వస్తున్న ఆచారాలను పాటిస్తూ దున్నపోతును అలంకరించి,



పూజా కార్యక్రమాలు నిర్వహించారు.

**మొక్కులు తీర్చుకున్న భక్తులు...**తొలి చద్ది కార్యక్రమానికి పరిసర ప్రాంతాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. గ్రామానికి ఎటువంటి ఆపదలు రాకుండా కాపాడాలని, ప్రజలు ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని అమ్మవారిని వేడుకున్నారు.పోలేరమ్మ తల్లి తమ గ్రామాన్ని కాపాడే గ్రామదేవతగా భక్తుల విశ్వాసం. జాతర ప్రారంభానికి ముందు జరిగే చద్ది కార్యక్రమాలకు ప్రత్యేకమైన ఆధ్యాత్మిక ప్రాధాన్యత ఉండటంతో గ్రామంలో భక్తి భావం వెల్లివిరిసింది.

**మూడు రోజులపాటు వైభవంగా జాతర...**వచ్చే నెల 6, 7, 8 తేదీల్లో జరిగే పోలేరమ్మ తల్లి జాతరకు ఇప్పటికే ఏర్పాట్లు ప్రారంభమయ్యాయి. జాతరను పురస్కరించుకుని ఆలయ పరిసరాలు, ప్రధాన వీధులు, భక్తులు రాకపోకలు సాగించే ప్రాంతాల్లో పారిశుద్ధ్యం, తాగునీరు, విద్యుత్, భద్రత, మౌలిక వసతుల కల్పనపై నిర్వాహకులు, సంబంధిత అధికారులు దృష్టి సారిస్తున్నారు.జాతర రోజుల్లో పొదలకూరు మాత్రమే కాకుండా పరిసర గ్రామాలు, మండలాలు, వివిధ ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చే అవకాశం ఉండటంతో అందుకు అనుగుణంగా ఏర్పాట్లు చేస్తున్నారు.

**మొదలైన జాతర సందడి...**తొలి చద్ది కార్యక్రమంతోనే పొదలకూరులో జాతర సందడి మొదలైంది. గ్రామంలోని ప్రధాన వీధులు, ఆలయ పరిసరాల్లో పండుగ వాతావరణం నెలకొంది. రానున్న రోజుల్లో జరిగే పలు ఆచార, సంప్రదాయ కార్యక్రమాలతో జాతర మరింత వైభవాన్ని సంతరించుకోనుంది. తరతరాలుగా కొనసాగుతున్న గ్రామదేవత ఆరాధనకు ప్రతీకగా నిలిచే పోలేరమ్మ తల్లి జాతరను భక్తులు అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించేందుకు సిద్ధమవుతున్నారు.

# కూటమి నాయకులతో సమీక్షిగా పనిచెయ్యాలి







## ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పాశం సునీల్ కుమార్ నాయుకులకు సూచన

## కేశవరం పంచాయతీలో 8 కోట్ల 70 లక్షలతో అభివృద్ధి

స్వర్ణసాగరం కోట (సెప్టెంబర్ 01) రిపోటర్ దాసరి వెంకటేష్

కోట మండలం కేశవరం పంచాయతీ రాఘవపురంలో నిర్వహించిన ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో గూడూరు శాసన సభ్యులు, టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ పాశం సునీల్ కుమార్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంక్షేమ పథకాలు అందించేటప్పుడు స్థానిక నాయకులు తమ సొంత ప్రచారం చేసుకోకుండా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు, ప్రధానిమంత్రి నరేంద్ర మోడి , ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ల కృషేనని కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత కోట మండలంలో కేశవరం పంచాయతీ పరిధిలో అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల ఎన్ టి ఆర్ పింఛన్ పథకం ద్వారా 570 లబ్ది దారులకు 22లక్షల 80 వేల రూపాయలు,అన్నదాత సుఖీభవ పథకం ద్వారా 397 మంది రైతులకు 1 కోటి 71 లక్షల రూపాయలు, తల్లికి వందనంపథకం ద్వారా 543 మంది విద్యార్థులకు 81లక్షల 40 వేల రూపాయలు,సీసీ రోడ్ల కోసం 30 లక్షల రూపాయలు, త్రాగునీరు పైప్ లైన్ 5 లక్షల రూపాయలతో నూతన బోర్ వెల్ కొరకు శంకుస్థాపన, సి ఎం ఆర్ ఎఫ్ ఫండ్ కింద 6 మంది లబ్దిదారులకు 27 లక్షల రూపాయలతో అభివృద్ధి సుమారు మొత్తం రూ.8 కోట్ల 70 లక్షల రూపాయలు ఖర్చు చేశామని వెల్లడించారు. గ్రామాల్లో కక్ష్య పూరిత రాజకీయాలు, ప్రభుత్వ భూముల ఆక్రమణలకు పాల్పడితే వారు ఎంతటి వారైనా సరే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. పార్టీ శ్రేణులు గ్రూపు రాజకీయాలకు స్వస్తి పలకాలని, క్షేత్రస్థాయిలో జనసేన, బీజేపీ నాయకులను కలుపుకుని వెళ్లాలని దిశానిర్దేశం చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో మిత్రపక్షాలకు తగిన ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. టీడీపీ మొదటి నుంచి బీసీల పక్షపాతి అని, స్థానిక సంస్థల్లో 34 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తూ వారి రాజకీయ ఎదుగుదలకు కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చిట్టాడు సొసైటీ అధ్యక్షులు చాపల శ్రీనివాసులు మండల,పార్టీ అధ్యక్షులు పలగాటి భాస్కర్ రెడ్డి, మార్కెటింగ్ కమిటీ చైర్పర్సన్ మద్రి ప్రమీల, జనసేన పార్టీ అధ్యక్షులు చంద్రగిరి మధు, బిజెపి పార్టీ అధ్యక్షులు హరిబాబు, జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షులు జలీల్ అహ్మద్,తిరుమల శెట్టి కోటేశ్వరరావు,నలపరెడ్డి వినోద్ కుమార్ రెడ్డి,నెల్లూరు మోహన్ రెడ్డి, ఐ టిడిపి అధ్యక్షులు మీజురు మధు బాబు,ఎంపీడీఓ, సచివాలయ సిబ్బంది,స్థానిక కూటమి నాయకులు అధికారులు పాల్గొన్నారు.

# బైండోవర్.. భయపెట్టేందుకు కాదు!

## శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగానే చర్యలు: తొట్టంబేడు పోలీసులు,

స్వర్ణసాగరం -తొట్టంబేడు,

తొట్టంబేడు మండలంలో బైండోవర్‌ల పేరుతో పోలీసులు హడావిడి చేస్తూ వైఎస్సార్‌సీపీ కార్యకర్తలను భయభ్రాంతులకు గురిచేస్తున్నారన్న ఆరోపణలను తొట్టంబేడు పోలీసులు ఖండించారు. బైండోవర్ చర్యలు ఏ ఒక్క పార్టీని లక్ష్యంగా చేసుకుని చేపట్టడం లేదని, శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా ముందస్తు చర్యగా మాత్రమే చేపడుతున్నామని ఎస్ఐ బాలకృష్ణ స్పష్టం చేశారు. ఈ మేరకు మంగళవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు.బైండోవర్ అనేది క్రిమినల్ కేసు కాదని, శాంతిభద్రతలకు విఘాతం కలిగించే అవకాశం ఉందని సమాచారం అందినప్పుడు అలాంటి చర్యలను నివారించేందుకు తీసుకునే ముందస్తు చర్య అని తెలిపారు. పోలీసుల వద్ద ఉన్న సమాచారాన్ని ఆధారంగా నివేదికను సంబంధిత ఎగ్జిక్యూటివ్ మెజిస్ట్రేట్‌కు సమర్పిస్తామని, తదుపరి ప్రక్రియ చట్టప్రకారం కొనసాగుతుందని వివరించారు.

**తుది నిర్ణయం తహసీల్దార్‌దే,...**బైండోవర్ ప్రక్రియలో పోలీసుల పాత్ర సమాచారం అందించడం, నివేదిక సమర్పించడం వరకేనని ఎస్ఐ తెలిపారు. సంబంధిత వ్యక్తికి నోటీసు ఇచ్చి వివరణ కోరిన అనంతరం, అతను స్వయంగా లేదా న్యాయవాది ద్వారా హాజరై తన వాదనలు వినిపించే అవకాశం ఉంటుందని చెప్పారు. ఇరుపక్షాల వాదనలు విన్న తర్వాత ఎగ్జిక్యూటివ్ మెజిస్ట్రేట్ సంతృప్తి చెందితేనే



పూచీకత్తుతో కూడిన బాండ్ తీసుకుంటారని వివరించారు. అందువల్ల బైండోవర్ చర్యలను ఏదైనా ఒక రాజకీయ పార్టీకి చెందిన వ్యక్తులను లక్ష్యంగా చేసుకుని చేపడుతున్నారన్న ఆరోపణల్లో వాస్తవం లేదన్నారు.

**కురవకున్నేరిలో డీజేపై ఫిర్యాదు,...**లింగంనాయుడుపల్లి పంచాయతీ పరిధిలోని కురవకున్నేరి గ్రామంలో శ్రీరామ మందిర కుంభాభిషేకం సందర్భంగా జరిగిన ఘటనపైనా ఎస్ఐ వివరణ ఇచ్చారు. భజన కార్యక్రమాలకు పోలీసులకు ఎలాంటి అభ్యంతరం లేదన్నారు. అయితే ఆగస్టు 28, 29 రాత్రి హోమం జరిగిన ప్రదేశంలో అనుమతులు లేకుండా డీజే సౌండ్ సిస్టమ్ ఏర్పాటు చేసి రికార్డింగ్ డ్యాన్స్ నిర్వహించినట్లు సమాచారం అందిందన్నారు.ఈ కార్యక్రమంతో కొందరు గ్రామస్థులకు ఇబ్బంది కలగడంతో డయల్ 112కు ఫోన్ చేశారని, సమాచారం అందడంతో పోలీసులు అక్కడికి వెళ్లి హెచ్చరించారని తెలిపారు. అనంతరం బైండోవర్ చర్యల నిమిత్తం తహసీల్దార్‌కు సమాచారం అందించినట్లు ఎస్ఐ బాలకృష్ణ పేర్కొన్నారు.

**పోలీసుల అనుమతి తప్పనిసరి,...**శ్రీకాళహస్తి డీఎస్పీ నరసింహమూర్తి మాట్లాడుతూ నియోజకవర్గశీ వ్యాప్తంగా శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా ప్రస్తుతం పోలీస్ యాక్ట్ 30 అమలులో ఉందన్నారు. సభలు, సమావేశాలు, ఊరేగింపులు, లౌడ్‌స్పీకర్లు, డీజేలు తదితర కార్యక్రమాలు నిర్వహించాలంటే ముందస్తుగా పోలీసుల అనుమతి తీసుకోవడం తప్పనిసరి అని స్పష్టం చేశారు. నిబంధనలు ఉల్లంఘిస్తే చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.పార్టీలకు అతీతంగా మండల ప్రజలు శాంతిభద్రతల పరిరక్షణలో పోలీసులకు సహకరించాలని ఎస్ఐ బాలకృష్ణ కోరారు. పోలీసు వ్యవస్థపై నిరాధార ఆరోపణలు చేస్తూ ప్రజలను తప్పుదోవ పట్టించవద్దని విజ్ఞప్తి చేశారు.

# ఓవర్ హెడ్ ట్యాంక్ ప్రారంభించిన ఎంపీ, ఎమ్మెల్యే

## కూటమి ప్రభుత్వం ప్రజలకు అన్ని విధాల తోడుంటుంది.. ఎంపీ దుగ్గుమళ్ళ ప్రసాదరావు

స్వర్ణ సాగరం చిత్తూరు సెప్టెంబర్ 1

చిత్తూరు నగరపాలక సంస్థ 28వ వార్డు వినాయకపురంలో రూ.31 లక్షల ఎంపీ నిధులతో నిర్మించిన ఓవర్ హెడ్ ట్యాంకును చిత్తూరు పార్లమెంట్ సభ్యులు దగ్గుమళ్ల ప్రసాద్ రావు , ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కొండ ప్రాంతంలో ఉన్న స్థానిక ప్రజల అవసరాల కోసం ట్యాంకును నిర్మించడం జరిగిందన్నారు. కూటమి ప్రభుత్వం ప్రజలకు మంచి చేయాలని ఆలోచనతో అభివృద్ధి పనులు చేయిస్తోందన్నారు. నగరంలో నీటి సమస్యల పరిష్కారానికి కూటమి ప్రభుత్వం అన్ని చర్యలు వేగవంతంగా తీసుకుంటోందని, రానున్న రోజుల్లో చిత్తూరు ప్రజలకు నీటి సమస్య లేకుండా శాశ్వత పనులు చేపట్టడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా నీటి కొళాయి ద్వారా నీటి పంపిణీ ప్రారంభించారు. అనంతరం స్థానికంగా ఎన్టీఆర్ భరోసా సామాజిక



పెన్షన్లను లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి పంపిణీ చేశారు. వృద్ధులతో మాట్లాడి వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. అంతకుముందు 12వ వార్డు అరుల్ పురంలో ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో చుడా చైర్ పర్సన్ కటారి హేమలత, కమిషనర్ పి నరసింహ ప్రసాద్,



మొదలియార్ కార్పొరేషన్ చైర్మన్ త్యాగరాజన్, వన్నెకుల క్షత్రియ కార్పొరేషన్ చైర్మన్ సీఆర్ రాజన్, సహాయ కమిషనర్ అవినేని ప్రసాద్, ఎంఈ చంద్రశేఖర్ రెడ్డి, ఎంహెచ్వో డా. అనిల్ కుమార్, మాజీ ఎమ్మెల్సీ బీఎన్ రాజసింహులు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

# కల్లిపూడిని కమ్మేస్తున్న కాలుష్య మేఘాలు,

## ఇనుప కర్మాగారాల వ్యర్థాలతో పంట పొలాలు, ప్రజల ఆరోగ్యంపై ముప్పు,

## అక్రమ డంపింగ్‌పై ఫిర్యాదులు చేసినా స్పందించని అధికారులు,



స్వర్ణసాగరం- తొట్టంబేడు,

శ్రీకాళహస్తి నియోజకవర్గం తొట్టంబేడు మండలం తాటిపర్తి పంచాయతీ పరిధిలోని కల్లిపూడి గ్రామాన్ని కాలుష్యం కమ్మేస్తోందని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రామ శివార్లలో పేరుకుపోతున్న నల్లటి దుమ్ము, ఇనుప కర్మాగారాల నుంచి వస్తున్నాయని చెబుతున్న వ్యర్థాల కారణంగా ప్రజలు, రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆరోపిస్తున్నారు.

**గాలిలో కలుస్తున్న నల్లటి దుమ్ము...** తొట్టంబేడు--కల్లిపూడి గ్రామ శివార్లలో గుర్తుతెలియని నల్లటి దుమ్ము గాలికి ఎగిసి గ్రామం, పంట పొలాలను కమ్మేస్తోందని స్థానికులు చెబుతున్నారు. ఈదురుగాలులు వీచిన సమయంలో పరిస్థితి మరింత తీవ్రంగా ఉంటోందని పేర్కొంటున్నారు. పొలాల్లో పనులు చేసేందుకు వెళ్లినప్పుడు కళ్లలో దుమ్ము చేరి ఇబ్బందులు పడుతున్నామని, కంటి చూపుపై కూడా ప్రభావం పడుతోందని కొందరు గ్రామస్తులు వాపోతున్నారు.

**పంటలపై ప్రభావం,..**నల్లటి దుమ్ము పంట పొలాలపై పేరుకుపోవడంతో పచ్చని పంటలకు నష్టం వాటిల్లుతోందని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ దుమ్ములో ఏ రసాయనాలు ఉన్నాయో, దాని వల్ల పంటలు, నేల, ప్రజల ఆరోగ్యంపై ఎలాంటి ప్రభావం ఉంటుందో అధికారులు పరీక్షలు నిర్వహించి వెల్లడించాలని కోరుతున్నారు.

**వ్యర్థాల డంపింగ్‌పై ఆరోపణలు,..**గ్రామ శివార్లలో ప్రభుత్వ భూముల్లో ఇనుప కర్మాగారాల నుంచి వస్తున్న వ్యర్థాలను భారీగా డంపింగ్ చేస్తున్నారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. అక్కడే వ్యర్థాలను జల్లెడ పట్టడం లేదా ఇతర ప్రక్రియలు నిర్వహించే సమయంలో పెద్దఎత్తున దుమ్ము లేచి సమీపంలోని పంట పొలాలు, గ్రామంపైకి వస్తోందని చెబుతున్నారు. అనంతరం ఈ వ్యర్థాలను ఇతర రాష్ట్రాలకు తరలిస్తున్నారన్న ఆరోపణలు కూడా వినిపిస్తున్నాయి.

**క్వారీ బ్లాస్టింగ్‌తో మరో సమస్య,..**ఒకవైపు క్వారీల్లో జరుగుతున్న బ్లాస్టింగ్, మరోవైపు ఎర్రమట్టి తవ్వకాలు, తరలింపుతో గ్రామస్తులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. పేలుళ్ల సమయంలో వచ్చే శబ్దం, దుమ్ముతో పాటు భారీ వాహనాల రాకపోకల వల్ల కూడా ఇబ్బందులు పడుతున్నామని పేర్కొన్నారు.

**అధికారులకు ఫిర్యాదులు చేసినా స్పందన కరువు,..**ఈ సమస్యపై గత కొన్ని నెలలుగా పంచాయతీ, రెవెన్యూ అధికారులకు పలుమార్లు ఫిర్యాదు చేసినప్పటికీ సమస్య పరిష్కారం కాలేదని గ్రామస్తులు చెబుతున్నారు. సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి తక్షణ చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.కల్లిపూడి గ్రామంలో జరుగుతున్నట్లు ఆరోపణలు వస్తున్న అక్రమ వ్యర్థాల డంపింగ్‌పై జిల్లా కలెక్టర్, కాలుష్య నియంత్రణ మండలి, రెవెన్యూ, మైనింగ్ అధికారులు సంయుక్తంగా తనిఖీలు నిర్వహించాలని గ్రామస్తులు కోరుతున్నారు. వ్యర్థాల స్వభావం, వాటి మూలం, డంపింగ్‌కు అనుమతులు ఉన్నాయా లేదా అనే అంశాలపై సమగ్ర విచారణ జరిపి, పంట పొలాలకు లేదా ప్రజల ఆరోగ్యానికి హాని కలిగిస్తున్నట్లు తేలితే బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

# స్థానిక సంస్థల్లో విజయదుందుభి మోగించాలి

## ఎమ్మెల్యే డాక్టర్ విజయశ్రీ ఆదేశం..







పెళ్లకూరు స్వర్ణసాగరం సెప్టెంబర్1

ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలో రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలకు సంక్షే మ ఫలాలు పుష్కలంగా అందుతున్నాయని అందువల్ల త్వరలో జరగబోవు స్థానిక సంస్థల ఎన్నికల్లో నూరు శాతం విజయం సాధించేలా ప్రతి ఒక్కరూ కలిసి పనిచేయాలని సూళ్లూరు పేట శాసనసభ్యురాలు డాక్టర్ నెలవల విజయశ్రీ నాయకులను కార్యకర్తలను ఆదేశించారు. ౦ంగళవారం శిరస్సు నంబెడు గ్రామంలో జరిగిన ఇంటింటికి తెలుగుదేశం పార్టీ కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు. గడిచిన రెండేళ్ల కూటమిపాలనలో ఎన్నికల సమయంలో ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాలతో పాటు అనేక సంక్షేమ పథకాలు అమలు చేసి రాష్ట్రంలో పేదల అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నిరంతరం కృషి చేస్తున్నట్లు వెల్లడించారు. ఇప్పటికే విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఆధ్వర్యంలో రాష్ట్రానికి అనేక పరిశ్రమలు రావడం వల్ల ఎందరో నిరుద్యోగులకు ఉపాధి లభించింది అని గుర్తు చేశారు. ప్రతి నెల ఒకటో తేదీ క్రమం తప్పకుండా పింఛన్ నగదు మంజూరు చేయడం కూటమిపాలనకు నిదర్శనం అన్నారు. మండలంలోని 24 పంచాయతీలు, 10 ఎంపీటీసీలు, ఒక జడ్పిటిసి స్థానాన్ని కైవసం చేసుకునే దిశగా మండలంలోని నాయకులు కార్యకర్తలు కలిసి పని చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు సంచి కృష్ణయ్య, పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు మురళి కృష్ణారెడ్డి, పార్టీ ప్రధాన కార్యదర్శి చైతన్య కృష్ణారెడ్డి, పేరం మధు నాయుడు, ప్రసాద్, రమణయ్య, వెంకటసుబ్బయ్య, నాగేంద్ర రెడ్డి, మాధవరెడ్డి, గురవయ్య, సిద్ధుల నాయుడు, మదన్ నాయుడు, రమేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# విద్యా వాలంటీర్ల భర్తీలో అనర్హులకు చోటు..

## జోరేపల్లి. వెంకటేశ్వర్లు , బహుజన సమజ్ పార్టీ వెంకటగిరి నియోజకవర్గం ఇన్చార్జి




స్వర్ణ సాగరం దక్కిలి (సెప్టెంబర్ 01)

తిరుపతి దక్కిలి మండలంలో ప్రభుత్వ పాఠశాలలో 24 ఎస్జిటి, 3 స్కూల్ అసిస్టెంట్ మొత్తం 27 పోస్టులు కు అకాడమిక్ ఇన్స్ట్రక్టర్ల నియామకం కోసం పెద్ద సంఖ్యలో అర్హులు దరఖాస్తు చేసుకోగా అంబేద్కర్ నగర్, దక్కిలి, చాకలపల్లి తదితర ప్రాథమిక పాఠశాలలకు విద్యా వాలంటీర్ల పోస్టులకు స్థానికులు అర్హులై ఉండి కూడా టిటిసి,బిఈడీ చేసిన వారికి కాకుండా కేవలం డిగ్రీ చేసిన వారికి మాత్రమే పిల్లలకు చదువు చెప్పే అవకాశం ఇవ్వడం విద్య వాలంటీర్ల కోసం దరఖాస్తు చేసుకున్న ఆశావహులు, మరియు స్థానికుల నుండి భిన్నాభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయని బహుజన సమాజ్ పార్టీ వెంకటగిరి నియోజకవర్గ ఇన్చార్జి జోరేపల్లి వెంకటేశ్వర్లు ఒక ప్రకటనలో తెలియజేశారు. చాకలపల్లి గ్రామంలో ఎస్ జి టి కి అర్హులైన వారి ఉండి కూడా ఆల్తురుపాడు గ్రామానికి చెందిన వారికి ఇవ్వడం విద్య వాలంటీర్ల నియామక సూత్రాలకు విరుద్ధమన్నారు. విద్యా వాలంటీర్ల నియామక ప్రక్రియ ప్రకారం స్థానికులై ఉండాలి, టిటిసి, బీఈడీ చేసిన వారు లేనిపక్షంలో డిగ్రీ చేసిన వారికి అవకాశం ఇవ్వాలి, వారి కూడా లేనిపక్షంలో పక్క పంచాయతీ లేదా మండలం వారికి అవకాశం ఇవ్వాలి, ఇక్కడ అలాంటి నియామక సూత్రాలు పాటించకపోవడంతో విద్యా వాలంటీర్లు భర్తీలో పైరవీలకే ప్రాధాన్యతనిచ్చినట్లుగా ఉందని ఇదే పరిస్థితి జిల్లా వ్యాప్తంగా ఇంకెంతమందిని అనర్హులను జిల్లా కమిటీ ఎంపిక చేసిందోన్న అనుమానం జోరేపల్లి వెంకటేశ్వర్లు వ్యక్తం చేశారు.

# శ్రీ కృష్ణాష్టమి వేడుకలకు ఆహ్వానం!

## 4వ తేదీన గీతా మందిరంలో జరుగుతాయి.

## గీతా ప్రచార కమిటీ పొదలకూరు.




స్వర్ణసాగరంపొదలకూరు, సెప్టెంబర్ 1:

పట్టణంలోని గీతా మందిరంలో ఈ నెల 4వ తేది శ్రీ కృష్ణాష్టమి వేడుకలు అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నట్లు గీతా ప్రచార కమిటీ వారు తెలిపారు. కార్యక్రమాల్లో భాగంగా ఉదయం 5 గంటలకు స్వామివారి మేలుకొలుపు, 6:30 కు గోపూజ, 7 గంటలకు విష్ణు సహస్రనామ పారాయణము, 8 గంటలకు సామూహిక పాలాభిషేకం, 8:30 కు శ్రీకృష్ణ భగవానుల వారికి బంగారు పూలతో అష్టోత్తరము, 9 గంటలకు మంత్ర పుష్పము, 9:15 కు హారతి, తీర్థ ప్రసాదాల వినియోగం, 10:30 కు గీతా పారాయణము.. పై కార్యక్రమాలన్నీ కీ.శే. చాట్ల నారాయణ శ్రేష్టి సుబ్బరత్నమ్మ జ్ఞాపకార్థం వారి కుమారుల ఆధ్వర్యంలో జరుగుతాయని కమిటీ సభ్యులు తెలిపారు. మధ్యాహ్నం 12 గంటలకు భక్త బృందంచే అన్నదానం, సాయంత్రం 6 గంటలకు స్వామివారికి ఉయ్యాల సేవ కార్యక్రమాలు జరుగుతాయన్నారు. కావున భక్తులందరు విచ్చేసి స్వామివారి కృపాకటాక్షాలకు పాత్రులు కావాలని కోరారు.

# ఆటోపాల్టి డ్రైవర్ మృతి...!



స్వర్ణ సాగరం సత్యవేడు

తిరుపతి జిల్లా సత్యవేడు ఉతుకోట మార్గానికి మధ్యలో ఉన్నటువంటి వనరోజ పెట్రోల్ బంకు సమీపాన ఆటో బోల్తా పడింది. అందులో ఆటో డ్రైవర్ బి.లీలా కృష్ణయ్య (36) ఘటనా స్థలంలోనే దుర్మరణం చెందాడు. మృతుడు సత్యవేడు మండలం, మదనంబేడు గ్రామానికి చెందినవారు. ఇతనికి వివాహమై భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. లీలా కృష్ణయ్య ఆటో డ్రైవర్‌గా జీవనం సాగిస్తున్నాడు. నిన్న మధ్యాహ్నం సుమారు 2:00 గంటల సమయంలో ఎన్ ఏం గండ్రిక సమీపంలోని మూతపడిన పెట్రోల్ బంక్ దగ్గర రోడ్డు దాటుతుండగా, ఒక గుర్తుతెలియని వాహనం ఆయనను బలంగా డి కొట్టగా ఘట్టనా స్థలంలోనే ఆటో పలిటీలు కొట్టింది. ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన ఆయనను స్థానికులు వెంటనే ఆసుపత్రికి తరలించారు. కాని ఆసుపత్రికి చేరుకునే సరికి లీలా కృష్ణయ్య అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు ధృవీకరించారు. సమాచారం అందుకున్న వెంటనే సత్యవేడు ఎస్సై సాయినాథ్ చౌదరి మరియు వారి సిబ్బంది సంఘటనా స్థలానికి వెళ్లి పరిశీలించారు. అనంతరం వెంటనే ఆసుపత్రికి వెళ్లి బాధితుడి బంధువుల నుండి ఫిర్యాదు స్వీకరించి, కేసు నమోదు (రిజిస్టర్) చేసి దర్యాప్తు చేపటడం జరిగింది. ప్రమాదానికి కారణమైన వాహనాన్ని గుర్తించేందుకు ఆధారాలు సేకరిస్తున్నామని, త్వరలోనే విచారణ పూర్తి చేసి నిందితులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని పోలీసులు తెలిపారు.

# ఇలగనూరులో ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ,



స్వర్ణసాగరం -తొట్టంబేడు,

మండలంలోని ఇలగనూరు పంచాయతీ ఎస్టీ కాలనీలో మంగళవారం ఎన్టీఆర్ భరోసా పింఛన్లను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు, శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్‌రెడ్డి సూచనలతో ప్రతి నెలా ఒకటో తేదీన ఉదయం 7 గంటలకే పింఛన్ల పంపిణీ చేపడుతున్నట్లు తెలిపారు.వృద్ధులు, దివ్యాంగులు, వితంతువులు, కిడ్నీ వ్యాధిగ్రస్తులకు ప్రభుత్వం పింఛన్లు అందజేయడంపై లబ్ధిదారులు హర్షం వ్యక్తం చేశారు. పింఛన్లు సకాలంలో అందడంతో తమకు ఎంతో భరోసా కలుగుతోందని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ మండల పార్టీ అధ్యక్షుడు గాలి మురళి నాయుడు, మాజీ సర్పంచ్ మధు నాయుడు, సుశేఖర్ నాయుడు, పంచాయతీ కార్యదర్శి, పెయ్యిలు కస్తూరయ్య తదితరులు పాల్గొన్నారు.

# జంగారెడ్డిగూడెంలో ఫైనాన్స్ మరియు రికవరీ ఏజెంట్లతో పోలీసుల సమావేశం చట్టపరమైన నిబంధనలు కచ్చితంగా పాటించాలని హెచ్చరిక



జంగారెడ్డిగూడెం స్వర్ణ సాగరం

ఏలూరు జిల్లా ఎస్పీ కె. ప్రతాప్ శివ కిషోర్, ఐపీఎస్ వారు జంగారెడ్డిగూడెం డీఎస్పీ.వెంకటేశ్వర్లు యొక్క ఆదేశాలపై జంగారెడ్డిగూడెం పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఫైనాన్స్ మరియు రికవరీ ఏజెంట్లతో మంగళ వారం ప్రత్యేక సమావేశం నిర్వహించారు, జంగారెడ్డి గూడెం ఇన్స్పెక్టర్ ఎం.వి. సుభాష్, ఎస్.ఐ.వీర ప్రసాద్ ఈ సమావేశాన్ని వివరంగా నిర్వహించారు,ఈ సందర్భంగా వాహ నాలు, ఆస్తులు మరియు రుణాల రికవరీకి సంబంధించి ఫైనాన్స్ ఏజెంట్లు అనుసరిం చాల్సిన విధివిధానాలపై పోలీసులు స్పష్టమైన మార్గదర్శకాలు జారీ చేశారు,రికవరీ ప్రక్రియలో ఎట్టి పరిస్థితుల్లోనూ చట్టాన్ని తమ చేతుల్లోకి తీసుకోకూడదని, చట్టబద్ధమైన పద్ధతులను మాత్రమే పాటించాలని స్పష్టం చేశారు,ఈ సమావేశంలో ఏజెంట్లకు ప్రధానంగా ఈ క్రింది సూచనలు చేశారు రికవరీ సమయంలో ఎలాంటి బలప్రయోగం, బెదిరింపులకు పాల్పడకూడదు,ప్రతి లావాదేవీకి సంబంధించి సరైన డాక్యుమెంటేషన్ మరియు రికార్డులను పక్కాగా నిర్వహించాలి,రుణగ్రహీతలతో ఏవైనా వివాదాలు తలెత్తినా లేదా ఎక్కడైనా తీవ్ర ప్రతిఘటన ఎదురైనా, ఏమాత్రం ఆందోళనకు తావివ్వకుండా వెంటనే స్థానిక పోలీసులకు సమాచారం అందించాలి.నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించి, ప్రజలను బెదిరింపులకు గురిచేస్తే చట్టపరంగా కఠిన చర్యలు తప్పవని ఈ సందర్భంగా పోలీసులు హెచ్చరించారు, ఫైనాన్స్ సంస్థలు మరియు రికవరీ ఏజెంట్లు పోలీసులకు సహకరిస్తూ, శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా నడుచుకోవాలని సూచించారు.

# పేదలకు అండగా ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు

## అర్హులందరికీ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందేలా కృషి -- జగదీశ్వరి



పోలవరం స్వర్ణ సాగరం

పేదలు, వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులు తదితర వర్గాల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని కొవ్వాసు జగదీశ్వరి అన్నారు,ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న పేద కుటుంబాలకు ఎన్టీఆర్ భరోసా పెన్షన్ ఎంతో అండగా నిలుస్తోందని తెలిపారు,ప్రతి నెలా పెన్షన్ అందించడం ద్వారా ప్రభుత్వం పేదల జీవనానికి భరోసా కల్పిస్తోం దన్నారు ,గుంజవరం గ్రామంలో సుమారు 80 మంది లబ్ధిదారులకు ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ చేయడం సంతోషంగా ఉందని పేర్కొన్నారు,అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందేలా కృషి చేస్తామని హామీ ఇచ్చారు,పేదల సంక్షేమంతో పాటు వారి ఆత్మగౌరవాన్ని కాపాడటమే ప్రభుత్వ లక్ష్యమని జగదీశ్వరి స్పష్టం చేశారు,ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు,పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# శ్రీకాళహస్తీశ్వర స్వామి సేవలో తెలంగాణ గవర్నర్,



స్వర్ణసాగరం -శ్రీకాళహస్తి,

దక్షిణ కాశీగా ప్రసిద్ధిగాంచిన శ్రీకాళహస్తి క్షేత్రంలోని శ్రీ జ్ఞాన ప్రసూనాంబ సమేత శ్రీకాళహస్తీశ్వర స్వామివారిని తెలంగాణ రాష్ట్ర గవర్నర్ శివ్ ప్రతాప్ శుక్ల మంగళ వారం కుటుంబ సమేతంగా దర్శిం చుకున్నారు.ఈ సందర్భంగా ఆలయ అధికారులు గవర్నర్‌కు ప్రత్యేక దర్శన ఏర్పాట్లు చేశారు. స్వామివారి దర్శనానంతరం ఆలయ అర్చకులు వేదాశీర్వచనం నిర్వహించి తీర్థప్రసాదాలను అందజేశారు.ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో బి.కె. వెంకటేశులు, ఏఈవోలు విద్యాసాగర్‌రెడ్డి, లోకేష్‌రెడ్డి, ధర్మకర్తల మండలి సభ్యులు మొక్కపాటి వెంకట్రామనాయుడు, ఆలయ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# శ్రీ విశ్వనాథ స్వామివారికి మహన్యాస పూర్వక రుద్రాభిషేకం..

## - భారీ అన్నదాన కార్యక్రమం



మనుబోలు, స్వర్ణ సాగరం :

మండలంలోని చెల్లోపల్లి రైల్వే గేట్ సమీపాన వెలసి ఉన్న పవిత్ర శ్రీ విశ్వనాథ స్వామి వారి దేవస్థానంలో సోమవారం ప్రత్యేక పూజా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు.పవిత్ర దినాన్ని పురస్కరించుకుని ఆలయ ప్రధాన అర్చకులు శ్రీనివాసులు ఆధ్వర్యంలో స్వామివారికి వేదమంత్రోచ్ఛారణల మధ్య మహన్యాస పూర్వక రుద్రాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారికి పంచామృతాలతో పాటు వివిధ సుగంధ ద్రవ్యాలతో అభిషేకాలు జరిపారు. అనంతరం శ్రీ విశ్వనాథ స్వామివారికి నూతన పట్టు వస్త్రాలు సమర్పించి, రంగురంగుల పుష్పమాలికలతో అత్యంత మనోహరంగా అలంకరించారు.ఈ పూజా కార్యక్రమాలకు గూడూరు భాను శంకర్ - వినీత, మనోహర్ - అనూష దంపతులు ఉభయకర్తలుగా వ్యవహరించి ప్రత్యేక పూజలు సమర్పించారు.సోమవారం ప్రత్యేక పూజల సందర్భంగా రాత్రి వేళ భక్తుల కోసం భారీ ఎత్తున అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చుట్టుపక్కల ప్రాంతాల నుండి తరలివచ్చిన అధిక సంఖ్యలోని భక్తులు పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. పూజా కార్యక్రమం అనంతరం భక్తులందరికీ తీర్థప్రసాదాలు అందజేశారు.ఈ ఆధ్యాత్మిక కార్యక్రమంలో స్థానిక భక్తులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులయ్యారు.

# కిరమంద పంచాయతీ లో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ లు పంపిణీ

బంగారుపాళ్యం.స్వర్ణసాగరం.సెప్టెంబర్ 1



పూతలపట్టు నియోజకవర్గం బంగారుపాలెం మండలంలోని కిరమంద గ్రామంలో కూటమి ప్రభుత్వం నారా చంద్రబాబు నాయుడు ఆదర్శవంతమైన పరిపాలనలో భాగంగా ఎన్టీఆర్ భరోసా పెన్షన్ ల లబ్ధిదారులైన అవ్వ తాతలకు, వితంతువులకు, వికలాంగులకు, మంచానికి పరిమితమైన రోగగ్రస్తులకు ప్రభుత్వ అధికారులతో కలిసి లబ్ధిదారులకు పంపిణీ చేసిన మాజీ ఎంపీటీసీ టీడీపీ రాష్ట్ర పాలఎకిరి సంఘం డైరెక్టర్ శ్రీనివాసులు

# సి యం సహాయానిది పేదల బతుకుల పెన్నిధి







## - దువ్వూరు మధుసూదన్ రెడ్డి

## బాధితులకు 2,22,571 లక్షల రూపాయల సి యం సహాయానిది

## తుమ్మల మోహన్ నాయుడు నివాసం వద్ద చెక్కులు పంపిణి

స్వర్ణసాగరం వాకాడు ( కొండాపురం )

ముఖ్యమంత్రి సహాయానిది పేదల బతుకుల పెన్నిదని తెలుగుదేశం పార్టీ మండలం అధ్యక్షులు దువ్వూరు మధు సూదన్ రెడ్డి అన్నారు. తిరుపతి జిల్లా వాకాడు మండల పరిధిలోని కొండాపురం గ్రామంలోని తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు తుమ్మల మోహన్ నాయుడు నివాసం వద్ద ఏర్పాటు చేసిన ముఖ్యమంత్రి సహానిది చెక్కుల పంపిణి కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా మండలం పార్టీ అధ్యక్షులు దువ్వూరు మధు సూదన్ రెడ్డి, సన్నారెడ్డి విజయ్ శేఖర్ రెడ్డి పాల్గొన్నారు ఈ సందర్బంగా మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయ నిధి రాష్ట్రంలో పేద ప్రజలకు అనారోగ్య బారిన పడిన పేదవారికి వైద్య ఖర్చులకు ఎంతగానో సహాయపడుతుందని ఇదే క్రమంలో గూడూరు శాసన సభ్యులు పాశం సునీల్ కుమార్ చరవతో ఈ కొండాపురం పంచాయతీలోని నలుగురు లబ్ధిదారులకు వలిపి ఈశ్వరమ్మ 23,400 రూపాయలు,తుమ్మల గోపాల నాయుడు 62,038 రూపాయలు, మీరగ దయాకర్ 84,928 రూపాయలు, చెముడుగుంట వెంకటయ్య 52,205 రూపాయలు విలువగల చెక్కులను పంపిణీ చేశామని వీటి ద్వారా వారి ఆరోగ్య కుటుంబ పరిస్థితులు మెరుగుప డతాయని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు నందగోపాల్ రెడ్డి, దువ్వూరు అజిత్ కుమార్ రెడ్డి, పంట్రంగం అరుణ్ కళ్యాణ్, సన్నారెడ్డి ప్రసాద్ రెడ్డి, కిషోర్ రెడ్డి, అన చెరువు సాగునీటి సంఘం అధ్యక్షులు జనార్ధన్, వెంకట కృష్ణయ్య, వెంకటేష్, కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# వైయస్ జగన్ గారిని అవహేళనగా మాట్లాడితే సహించేది లేదు---దద్దాల

## ఎంపీ మాగుంట భేషరతుగా క్షమాపణ చెప్పాలి---అనుచిత వ్యాఖ్యలు తక్షణమే ఉపసంహరించుకోవాలి

## కనిగిరి వైయస్ఆర్‌సీపీ సమన్వయకర్త డాక్టర్ దద్దాల ధ్వజం

కనిగిరి స్వర్ణ సాగరం సెప్టెంబర్ 01

వైఎస్ జగన్ మోహన్ రెడ్డిని సోమవారం పూల సుబ్బయ్య వెలిగొండ ప్రాజెక్ట్ ప్రారంభోత్సవ వేదికపై ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి స్థాయికి మించి మాట్లాడటం సబబు కాదని,వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిపై అవహేళనగా మాట్లాడితే సహించేది లేదని వైఎస్సార్‌సీపీ కనిగిరి నియోజకవర్గం వైయస్ఆర్‌సీపీ సమన్వయకర్త డాక్టర్ దద్దాల నారాయణ యాదవ్ తీవ్రంగా మండిపడ్డారు. చంద్రబాబు ప్రాపకం కోసం నీచమైన భాష వాడటం తగదన్నారు.జగన్‌పై అనుచిత వ్యాఖ్యలు చేయడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు.మంగళవారం స్థానిక పార్టీ కార్యాలయంలో దద్దాల నారాయణ యాదవ్ మీడియా తో మాట్లాడుతూ తమ నాయకుడిని విమర్శిస్తే ఊరుకోమని స్పష్టం చేశారు.మాజీ సీఎం వైఎస్ జగన్ గారిని ఉద్దేశించి ఒక కులం వారు ఓట్లు వేస్తే గెలిచారని,మూర్ఖుడని మాగుంట చేసిన వ్యాఖ్యలు చాలా బాధాకరమన్నారు. కరోనా కష్ట కాలంలో కూడా కులాలు, మతాలకు, ప్రాంతాలకు,



పార్టీలకు అతీతంగా పేదలందరికి గడపవద్దకే సంక్షేమ పథకాలు అమలు చేసిన గొప్ప నాయకుడు మాజీ సీఎం జగన్ గారని,అన్ని వర్గాల ప్రజలు ఆశీర్వదించడం వలనే 2019 లో సీఎం అయ్యారనే విషయాన్ని మాగుంట గుర్తించుకోవాలన్నారు.వెలిగొండ ప్రాజెక్టు పనుల్లో సుమారు 82 శాతం దివంగత సీఎం వైఎస్ రాజశేఖర్ రెడ్డి మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి హయాంలోనే పూర్తియ్యాయని దద్దాల నారాయణ యాదవ్ స్పష్టం చేశారు.వెలిగొండ ప్రాజెక్టు నేనే మొదలెట్టాను.నేనే పూర్తి చేశాను అంటూ క్రెడిట్ కొట్టేసేందుకు చంద్రబాబు సర్కస్ ఫీట్లు చేస్తున్నారని విమర్శించారు.ఎంపీ మాగుంట శ్రీనివాసులరెడ్డి మాట్లాడిని మాటలను తక్షణమే ఉపసంహరించు కోవాలని, వైఎస్ జగన్ గారికి బేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.మీలాంటి అవకాశవాద రాజకీయ నాయకులకు ఉమ్మడి ప్రకాశం ప్రజలు, వైఎస్సార్సీపీ కార్యకర్తలు తగిన బుద్ది చెపుతారన్నారు.మాగుంట నోరు అదుపులో పెట్టుకోవాలని, లేనిపక్షంలో తీవ్ర పరిణామాలు ఎదురుకోవాల్సి ఉంటుందని ఈ సందర్భంగా దద్దాల నారాయణ యాదవ్ హెచ్చరించారు.

# విద్యార్థులకు నోట్ పుస్తకాలు, పలకలు, పండ్ల పంపిణీ,



స్వర్ణసాగరం -శ్రీకాళహస్తి,

స్థానిక ముత్యాలమ్మ గుడి వీధికి చెందిన శ్రీ సత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో లంకమిట్ట ప్రాంతంలోని కుందేటివారి వీధి ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు నోట్ పుస్తకాలు, పలకలు, పండ్లను మంగళవారం పంపిణీ చేశారు. పేద కుటుంబాలకు చెందిన విద్యార్థులకు అండగా నిలిచేందుకు ఈ సేవా కార్యక్రమాన్ని నిర్వహించినట్లు నిర్వాహకులు తెలిపారు.

ఈ సందర్భంగా 50 నోట్ పుస్తకాలు, 50 పలకలు, పండ్లను విద్యార్థులకు అందజేశారు. అనంతరం విద్యార్థులకు చిన్న కథలు చెబుతూ వాటి ద్వారా మంచి అలవాట్లు, క్రమశిక్షణ, విద్య ప్రాముఖ్యతను వివరించారు. విద్యార్థులు క్రమం తప్పకుండా పాఠశాలకు హాజరై శ్రద్ధగా చదువుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఎల్. పాండురంగయ్య, జి. దామోదరం, ఎం. జయంతి, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మేరీ ప్రవీణ, ఉపాధ్యాయులు జే. రమేష్, సుధీర్, పవన్, అరుణ తదితరులు పాల్గొన్నారు.

# టిడిపి జిల్లా బిసి ఈడిగ సాధికార సమితి అధ్యక్షులు బుసా నాగరాజ గౌడ్ పుట్టినరోజు సందర్భంగా క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం



బంగారుపాళ్యం.స్వర్ణసాగరం.సెప్టెంబర్ 1

చిత్తూరు జిల్లా పూతలపట్టు నియోజకవర్గం బంగారుపాళ్యం మండలం నలగాంపల్లి గ్రామానికి చెందిన టీడీపీ జిల్లా బీసీ ఈడిగ సాధికార సమితి అధ్యక్షుడు బుసా నాగరాజ గౌడ్ 64 వ పుట్టినరోజు సందర్భంగా బొంబాయిపల్లె పంచాయతీ కి చెందిన వజ్రాలపురం వద్ద కెఎంటీ క్రికెట్ స్టేడియంలో గణపతి విలేజ్ క్రికెట్ మహోత్సవ్--సీజన్-1 పోటీలు కె. మహాలక్ష్మి, తులసిరామ్, నిరిత్, పునిత్ ఆధ్వర్యంలో బుసా నాగరాజు గౌడ్ ప్రారంభించారు ఈ క్రికెట్ గవర్నమెంట్లో గెలుపొంది విజేతలకు రూ.14 వేల మొదటి బహుమతి, రన్నరప్‌కు రూ.7 వేల రెండో బహుమతి అందించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.అనంతరం క్రికెట్ క్రీడాకారుల సమక్షంలో నాగరాజ గౌడ్ జన్మదిన వేడుకలు భారీ కేక్‌ను కట్ చేసి క్రీడాకారులు, అభిమానులకు పంచిపెట్టారు. సబ్ రిజిస్ట్రార్ కార్యాలయ సిబ్బంది, వజ్రాలపురం బోయకొండ గంగమ్మ ఆలయ కమిటీ,చిత్తూరు ఈడిగ సంఘం, బొమ్మాయిపల్లి, నలగాంపల్లి గ్రామస్తుల ఆధ్వర్యంలో నాగరాజ గౌడ్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో రెడ్డెప్పతో పాటు బంధుమిత్రులు, శ్రేయోభిలాషులు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు


# వైకాపాలో చేరిక

పెళ్లకూరు స్వర్ణసాగరం సెప్టెంబర్ 1.

పెళ్లకూరు మండలం బంగారంపేట పంచాయతీ నుండి తెలుగుదేశం పార్టీని వీడి వైఎస్ఆర్సిపి లో చేరిన కార్యకర్తలకు మంగళవారం స్థానిక వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి కామిరెడ్డి సత్యనారాయణరెడ్డి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. మాజీ ఎన్ డి సి బి చైర్మన్ రాష్ట్ర కార్యదర్శి శ్రీ కామిరెడ్డి సత్యనారాయణరెడ్డి సమక్షంలో వైకాపాలో చేరిన షబ్బీర్ భాయ్ ,నందయ్య,జీ రవి, రాజేంద్ర మొదలగు నాయకులు వైఎస్ఆర్సిపి లో చేరడం



జరిగింది. రాబోయే స్థానిక ఎలక్షన్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కోసం స్థానికంగా కష్టపడి పార్టీని గెలిపించుకుంటామని రాబోవు 2029 సార్వత్రిక ఎన్నికలలో జగన్మోహన్ రెడ్డిని సీఎం చేసుకునే వరకు పార్టీ కోసం కష్టపడి పనిచేస్తామని చెప్పడం జరిగింది.






## రష్మిక నుంచి బ్యాక్ టూ బ్యాక్ సినిమాలు.. మైసా రిలీజ్ డేట్ ప్రకటించిన మేకర్స్

నేషనల్ క్రష్ రష్మిక మందన్న ప్రస్తుతం వరుస సినిమాలతో బిజీగా ఉంది. ఇప్పటికే విభిన్నమైన కథలు, పాత్రలను ఎంచుకుంటూ పాన్ ఇండియా స్థాయిలో తన మార్కెట్‌ను మరింత పెంచుకుంటున్న ఈ భామ.. ఇప్పుడు మరో ఆసక్తికరమైన సినిమాతో ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. రష్మిక ప్రధాన పాత్రలో తెరకెక్కుతున్న పాన్ ఇండియా మూవీ 'మైసా' విడుదల తేదీ ఖరారైంది. 'మైసా' చిత్రాన్ని 2026 నవంబర్ 27న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల చేయనున్నట్లు మేకర్స్ అధికారికంగా ప్రకటించారు. ఈ సందర్భంగా రష్మిక చేతిలో ఈటె పట్టుకుని, అత్యంత పవర్‌ఫుల్ లుక్‌లో కనిపించే ఇంటెన్స్ పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ పోస్టర్ సినిమాపై అంచనాలను ఒక్కసారిగా పెంచేసింది. ఇప్పటివరకు గ్లామర్, లవ్, ఫ్యామిలీ, కామెడీ వంటి విభిన్న పాత్రల్లో కనిపించిన రష్మిక.. 'మైసా'లో మాత్రం పూర్తిగా భిన్నమైన అవతార్‌లో కనిపించనుంది. ఇందులో ఆమె గోండ్ గిరిజన మహిళ, తిరుగుబాటుదారిణి పాత్రలో నటిస్తున్నట్లు సమాచారం. పాత్ర కోసం రష్మిక తన లుక్, బాడీ లాంగ్వేజ్‌లోనూ భారీ మార్పులు తీసుకొచ్చినట్లు తెలుస్తోంది. 'మైసా' కథ గిరిజన ప్రాంతాల నేపథ్యంలో సాగుతుందని తెలుస్తోంది. అక్కడి ప్రజల జీవన విధానం, వారి నమ్మకాలు, సమస్యలు, పోరాటం వంటి అంశాలను కథలో చూపించనున్నట్లు సమాచారం. ముఖ్యంగా రష్మిక పాత్ర చుట్టూనే కథనం ఎక్కువగా నడుస్తుందని టాక్. ఈ సినిమాలో రష్మిక ఇప్పటివరకు చేయని యాక్షన్ షేడ్స్‌తో కూడిన పాత్రలో కనిపించనుంది. చేతిలో ఈటె పట్టుకుని కనిపిస్తున్న పోస్టర్ చూస్తే.. సినిమాలో ఆమె పాత్ర ఎంత పవర్‌ఫుల్‌గా ఉండబోతోందో అర్థమవుతోంది. ఈ సినిమా కోసం రష్మిక అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. 'మైసా'తో రవీంద్ర పుల్లె దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ కొనసాగుతోంది. పాన్ ఇండియా స్థాయిలో తెరకెక్కుతున్న ఈ చిత్రాన్ని అనిల్, అజయ్ సయ్యపురెడ్డి, శ్రీకాంత్ సాతి కలిసి అన్‌ఫార్ములా ఫిల్మ్స్ బ్యానర్‌పై నిర్మిస్తున్నారు.ఈ చిత్రానికి జేక్స్ బిజోయ్ సంగీతం అందిస్తున్నారు. తారక్ పొన్నప్ప కీలక పాత్రలో నటిస్తున్నారు. కథకు తగ్గట్టుగా భారీ యాక్షన్ సన్నివేశాలు, గిరిజన నేపథ్యాన్ని ప్రతిబింబించే విజువల్స్‌కు ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలుస్తోంది.ఇదిలా ఉంటే రష్మికకు 2026 చివరి రెండు నెలలు మరింత ప్రత్యేకంగా మారనున్నాయి. ఇప్పటికే విజయ్ దేవరకొండతో కలిసి నటిస్తున్న 'రణబలి' చిత్రం అక్టోబర్ 16న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఆ తర్వాత కేవలం 42 రోజుల వ్యవధిలోనే 'మైసా' నవంబర్ 27న విడుదల కానుంది.

# 'కల్కి2'పై బిగ్ అప్‌డేట్..!





దుల్కర్ సల్మాన్ హీరోగా తెరకెక్కిన పాన్ ఇండియా యాక్షన్ ఎంటర్‌టైనర్ 'ఐయామ్ ది గేమ్'. ఈ చిత్రం సెప్టెంబర్ 3న ప్రేక్షకుల ముందుకు రానుంది. వేఫెరర్ ఫిలిమ్స్ సమర్పణలో నహాస్ హిదాయత్ దర్శకత్వంలో దుల్కర్ సల్మాన్, జోమ్ వర్గీస్ నిర్మిస్తున్నారు. ఈ చిత్రానికి సంబంధించిన ప్రీ రిలీజ్ ఈవెంట్ హైదరాబాద్‌లోని పార్క్ హయత్ హోటల్‌లో సోమవారం నిర్వహించారు. ముఖ్య అతిథిగా వచ్చిన నాగ్ అశ్విన్ మాట్లాడుతూ 'కల్కి2'కి సంబంధించిన అప్‌డేట్‌ను పంచుకున్నారు. ఇప్పుడీ వీడియో వైరల్ అవుతోంది.

'ఇప్పటివరకు పది రోజుల షూటింగ్ చేశాం. ఇంకా చాలా చేయాల్సి ఉంది. ప్రభాస్‌కు సమయం దొరకపోవడంతో లేట్ అవుతుంది. అతనికి సమయం దొరికాక పెద్ద షెడ్యూల్ ప్లాన్ చేస్తాం' అని వెల్లడించారు.

2024లో విడుదలై..

కాగా ప్రభాస్ – నాగ్ అశ్విన్ కాంబోలో వచ్చిన బ్లాక్‌బస్టర్ హిట్ 'కల్కి 2898 ఏడీ'. 2024 జూన్ 27న విడుదలైన ఈ మూవీ బాక్సాఫీస్ వద్ద రూ.1100 కోట్లకు పైగా వసూళ్లు సాధించింది. ఈ చిత్రంలో అమితాబ్ బచ్చన్, కమల్ హాసన్, దిశాపటానీ, దీపికా పదుకొణె కీలక పాత్రల్లో నటించారు. ఇప్పుడు 'కల్కి2' కోసం అభిమానులు ఎదురు చూస్తున్నారు. ఈ తరహాలో 'కల్కి2'కి సంబంధించిన అప్‌డేట్ అభిమానుల్లో ఉత్సాహాన్ని నింపుతోంది.

# దుల్కర్ సల్మాన్ 'ఐయామ్ గేమ్'కు లెంగ్తీ రన్ టైం..!

దుల్కర్ సల్మాన్ నటిస్తోన్న యాక్షన్ థ్రిల్లర్ ఐయామ్ గేమ్. నిహాస్ హిధయత్ డైరెక్ట్ చేస్తున్న ఈ మూవీ ముందుగా అనుకున్న షెడ్యూల్ ప్రకారం ఆగస్టు 20న విడుదల కావాల్సింది. కానీ పలు కారణాల వల్ల సెప్టెంబర్ 3 ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఒకేసారి పలు ప్రధాన భాషల్లో విడుదల కానుంది. ఐయామ్ గేమ్ సెన్సార్ కార్యక్రమాలు పూర్తి చేసుకుంది. ఈ చిత్రానికి సెన్సార్ బోర్డు క్లీన్ యూ/ఏ 16ం సర్టిఫికెట్ జారీ చేసింది. ఈ చిత్రానికి రన్ టైం 173 నిమిషాలు (2 గంటల 57 నిమిషాలు). రన్ టైం ఎక్కువ కావడం కారణంగా ఆడియెన్స్‌ను ఎంగేజ్ చేయాలంటే స్టోరీ, స్క్రీన్ ప్లే చాలా కీలకం. మరి డైరెక్టర్ లెంగ్తీ రన్ టైం సినిమా చూసేలా ప్రేక్షకులను ఎలా కుర్చీలకు కట్టిపడేస్తాడో చూడాలి. ఈ చిత్రంలో కయాదు లోహర్, ఆంటోనీ వర్గీస్, మిస్కిన్, కథిర్, సంయుక్తా విశ్వనాథన్ కీలక పాత్రల్లో నటిస్తున్నారు.





# 'ఇరుముడి'తో రవితేజ.. 'మారెమ్మ'తో తమ్ముడి కొడుకు

'ఇరుముడి' హిట్ కొట్టిన రవితేజ మంచి జోష్‌లో ఉన్నాడు. ఇప్పుడు ఇతడి ఇంటి నుంచి మరో హీరో రాబోతున్నాడు. రవితేజ తమ్ముడు రఘు కొడుకు మాధవ్ ప్రధాన పాత్ర చేసిన 'మారెమ్మ' విడుదలకు సిద్ధమైంది. వచ్చే శుక్రవారం(సెప్టెంబరు 10) ఈ మూవీ థియేటర్లలో రిలీజ్ కానుంది. ఈ క్రమంలోనే తాజాగా ట్రైలర్ వదిలారు. ఇది ఆకట్టుకునేలా ఉంది. గతంలో 'లవ్ యూ ఇడియట్' అనే మూవీలో మాధవ్ హీరోగా పరిచయమయ్యాడు. కానీ ఇదొచ్చిందా లేదా అనే సంగతి జనాలకు పెద్దగా తెలీదు. తర్వాత విలేజ్ బ్యాక్‌డ్రాప్‌లో సాగే 'మారెమ్మ' ఒప్పుకొన్నాడు. ఏడాది క్రితం దీని గురించి ప్రకటన వచ్చింది. కొన్నిరోజుల క్రితం మూవీ రిలీజ్ డేట్ ప్రకటించారు. ఇప్పుడు ట్రైలర్ విడుదల చేశారు. మారెమ్మ అనే గ్రామ దేవత, ఈ దేవి కోసం పెంచే ఓ దున్నపోతు. దాన్ని కాపాలా కాసే ఓ కాపరి. ఊరిలో జరిగే కొన్ని అరిష్టాలు. ఇలా ట్రైలర్ సాగింది. తెలంగాణలోని ఓ పల్లె నేపథ్యంగా మూవీ ఉండనుంది. ఇందులో మాధవ్ సరసన దీపా బాలు హీరోయిన్‌గా చేసింది. మంచాల నాగరాజు దర్శకుడు. ఈ సినిమాతోనైనా మాధవ్ హీరోగా సక్సెస్ అందుకుంటాడేమో చూడాలి?

Edited Printed Published & Owned by Embeti Kameswari. And Printed at VSR Publishers and Printers, #1-176, Vakadu Village and Post, Vakadu Mandal, Tirupati District, Andhra pradesh. Published at VSR Publications, 1-176, Vakadu Village and Post, Vakadu Mandal, Tirupati District, Andhra pradesh. EDITOR Embeti Kameswari, PRGI. NO. APTEL/26/A2367